మనోహరగ్రంథనిలయము — ౧.

భక్తగౌరాంగ్

అను

చైతన్యలీల.

గ్రంథకర్త:

విన్నకోట వేంకటరత్నశర్మ.



కాకినాడ:

కాకినాడముద్రాక్షరశాలలో

ముద్రితము.

౧౯30

[వెల రు 1-0-0.

అవతారిక.

గౌరాంగదేవుఁడు వైష్ణవభక్తుఁడు. యావద్భారతదేశమును గౌరాంగుని అవతారపురుషునిగా భావింతురు. భక్తులచరిత్ర లతివిచిత్రములు. వారి మనోభావము లతి గంభీరములు. వారి ప్రవృత్తి కుసుమకోమలము. వారి వచనము లతిప్రసన్నములు. వారియుపదేశములు ఆత్మవికాససాధనములు. వారికి సర్వము నొక్కటే. వారు జాగ్రదవస్థలోనున్నను నిద్రావస్థలో నున్నను పరమేశ్వరలగ్నమానసులే! గౌరాంగదేవు డీలక్షణము లన్నియు గల్గిన యొక మహాపురుషుఁడు. తొలుదొల్త ప్రేమతత్త్వరహస్యము నెఱింగి ప్రజలకుబోధించి ఆత్మజీవితమును ప్రేమతో మేళవించిన మహాత్ముఁడు గౌరాంగుడే! అతని ప్రేమతత్త్వమునే నేఁడు కొందఱు దేశభక్తులు సత్యాగ్రహ మని పిలుచుచున్నారు. ఇందులకు—

"కఱకులై మొఱకులై కరవాలములుపూని
పడనిండు మీపైన భక్తులార"

అను పద్యము గొప్ప నిదర్శనము. ఇట్టి లోకోత్తర పురుషవర్యుని—భక్తావతంసుని—గౌరాంగదేవుని పుణ్యచరిత్రమును మా మిత్రవర్యులగు బ్రహ్మశ్రీ విన్నకోట వేంకటరత్నశర్మగారు రూపకముగారచించి లోకమునకు మహోపకారమును గావించినారు.

శర్మగారు స్వయముగా గౌరాంగదేవుని అనుచరు లగుటవలన నాటకమునం దాద్యంతమును భక్తిరసము వెల్లువలై పారునట్లొనరింపగల్గినారు. లలితములగు అలతిపదములతో గంభీరములగు భావములతో సరళమగు ధారతో వీరి గద్యపద్యములు హృద్యములైయుండును. మహాభక్తశిఖామణియగు గౌరాంగుని స్వభావమిందు

యోగ్యతమముగా చిత్రింపబడినది. గౌరాంగభక్తుడగు నితి—భార్యయగు విష్ణుప్రియాసతి— తల్లియగు శచీదేవి యిందుముఖ్యముగా పేర్కొనవలసిన వ్యక్తులు. కవి గౌరాంగునిలో లీనమై భక్తిరసావేశమున నుద్రేకుడై యిందలి అంతర్నాటకము రచించెనని చదువరులు గ్రహింపక మానరు. ఏవో ఒకటి రెండు రంగములు తక్క తదితరములయందు కవి తన కల్పనాశక్తిని చూపుట కిష్టపడలేదు. అంతమాత్రమున నాటకమున కట్లోపమును కలుగలేదు. “కేవల కల్పనాకథలను కట్టుపురాణములను కృత్రిమరత్నములు” గా భావించు నీకాలమున కల్పనము నెంతవిడనాడిన నంతమేలని కవి గ్రహించుట సంతోషావహము. పూతచారిత్రులైన భక్తాగ్రణుల చారిత్రపఠనమువలన హృదయములు వికసించి ఆత్మోన్నతికి కారణములగుటచే ప్రతి స్త్రీపురుషులకును గౌరాంగచారిత్రమువలన నెంతయో మేలుచేకూరగలదు. ఇట్టి మనోహరభక్తచారిత్రరచనమువలన శ్రీ శర్మగారు నాటకలోకమునకు అనంతోపకారమును గావించినందులకు ఆంధ్రలోకము మిక్కిలి కృతజ్ఞత చూపవలసియున్నది. సమర్థులగు నటకులకీకొత్తనాటక మొక పెన్నిధి. ఆంధ్రలోక మీకవికావ్యము నెట్లాదరించునో ముందు చూడవలసియున్నది.

గాంధీనగరము,
కాకినాడ, ది 8-5-1930.

బు॥ పా॥ రా॥



పీఠిక.

ఈఅల్పుడు నేర్చిన కొలది వ్రాసిన యీనాటకమును కాకినాడతాలూకా నవరసాకరస్థులును, భక్తులును, ఉభయభాషాప్రవీణులును, పురాణవేత్తలును, కీర్తిశేషులగు శ్రీమాన్ పెద్దింటి లక్ష్మణాచార్యులుగారి కుమారుడు చి॥ వెంకటగోపాలాచార్యులుగారు విని, సంతసించి, ప్రతిఫలరహితముగా ముద్రణావ్యయమును భరించి ముద్రించి యొసంగిరి. వారితండ్రిగారి ఆత్మకు శాంతికలుగు గాక యనికోరుచు ఈబాలునికి శుభాశీస్సు లొసగుచున్నాను.

గౌరాంగపాదసూరి,
గ్రంథకర్త.

☞ నాలిఖితపూర్వకమగు అనుమతిలేనిదే ఈనాటక మాడువారు రు 500 లు నష్టమునకు పాత్రులగుదురు. **Full reharsell** గా గున్నచో నేసంఘమునకైనను అనుమతి నీయబడును.

గ్రంథకర్త.

ఈనాటకమునందువచ్చు పాత్రలు.



—। పురుషులు ।—



1 గౌరాంగుడు—కథానాయకుడు.

2 నిత్యానందుడు—భక్తుడు.

3 మాధవుడు—ఉద్యోగస్థుడు.

4 జగన్నాథుడు— ,,

5 సుల్తాన్—నవద్వీపపట్టణ ప్రభువు.

6 ప్రధాని—ఉద్యోగి.

7 కేశవభారతీస్వామి—గౌరాంగుని గురువు.

8 శంకరశాస్త్రి—ఒక బ్రాహ్మణుడు.

9 నీలకంఠశాస్త్రి— ,,

10 సారోజీ—దొంగలనాయకుడు.

—। స్త్రీలు ।—

1 శచీదేవి—గౌరాంగుని తల్లి.

2 విష్ణుప్రియ—గౌరాంగుని భార్య.



భక్తగౌరాంగ్.



రంగము—1.

నవద్వీపపురి—గౌరాంగుని యింటిలో చావడి.

[విష్ణుప్రియ పాడుచు పాదము, పాటచాలించి—]

గౌరాంగనామస్మరణము నాకు వివాహముకాకమునుపునుండియు ప్రీతిదాయకమేయైనను, కళ్యాణమైననెనుక మరింత సుఖదాయకముగా నున్నది. ఆమూర్తివిశేషమేమోకాని, చూచినవారికి కనులకు నేత్రానందమగుచుండు నా కానందముకూర్చు నైశ్వర్యమేమి! నాభాగ్యవశముచే నాయత్తగారగు శచీదేవికి చేసిన పరిచర్యాఫలము లభించినది. లేనిచో మాతృశ్రీగా రీసంబంధమున కంగీకరించియుండరు—ఎన్నిగ్రంథములు చదివినను సారాంశ మొక్కటే—పతులే సతులకు గతులని—ఆలోచించిచూచినప్పుడే మానసము—భర్తృపాదారవిందధ్యానము చేసికొందును. (ధ్యానము చేయుచుండును.)

గౌ—(ప్రవేశించి) ప్రియా—విష్ణుప్రియా—ధ్యానాయత్తచిత్తవై యున్నావా. మొదటినుండియు నీవాకు భక్తియే—(స్పృశించి) ప్రియా!

వి—(కన్నులు తెరచిచూచి, లేచి, నమస్కారముచేసి) ఆనందము—ఆనందము! నాథా! వచ్చితిరా! (పాదములొత్తుచు) భజనలు చేసిచేసి, అలసివచ్చినట్లున్నారు. కూర్చుండుడు. ఒకింత బడలిక దీర్చుకొనుడు. చూడుడు! పాదకమలంబులు ధూళిధూసరితములైయున్నవి. ఉష్ణోదకము తెచ్చి కడిగెదను. (కడిగి) ఫలహారము పుచ్చుకొనుడు. (తెచ్చియిచ్చును.)

గౌ—(స్వ) విష్ణుప్రియ నాకుఁ గళత్రమగుటచే గదా సంసారయాత్ర సుఖముగా సాగించుచున్నాడను. ఏసౌందర్యమునకో, యే యైశ్వర్యమునకో, యే యౌవనమునకో, ఆసపడి, కామమోహితులై, భక్తిశూన్యులైన కాంత లెందఱకు లభించుట లేదు? అట్టి సంసారము లెన్ని యధోగతిపాలగుట లేదు? కాని విష్ణుప్రియకు రాత్రింబవళ్లు భక్తియే.

వి—ఏమియు మాట్లాడకున్నా రేమి? మీతో సంభాషణము, అమృతోపమానమనియు, మీదర్శనమే సాక్షాత్ కృష్ణదర్శనమనియు, యువ్విళ్లూరుచుందునుగదా!

గౌ—ఔనుగాని, ప్రియా! నీ వెవరినిగూర్చి ధ్యానించుచుంటివి?

వి—ఎవరినిగూర్చి ధ్యానమొనర్చిన జన్మసాఫల్యమో వారినిగూర్చి.

గౌ—అనగా మానందనందనునిగూర్చియేనా? కృష్ణనామమేనా నీవు ధ్యానమొనర్చునది? ధన్యాత్మురాలవు. ప్రియా! కృష్ణనామ మాధుర్య మింతయని చెప్పనలవియగునా?

సీ. శ్రీకృష్ణనామంబు చిన్మయానందంబు
శుభదంబు; సుఖదంబు; సురుచిరంబు;
శ్రీకృష్ణనామంబు జీవనాధారంబు;
చెలువంబు; లలితంబు; శ్రీకరంబు;
శ్రీకృష్ణనామంబు చిత్తశాంతికరంబు;
భవబంధపతనంబు పావనంబు;
శ్రీకృష్ణనామంబు ప్రేమైకధామంబు
మామనోహరణంబు మానితంబు;

గీ. ఉద్ధవాక్రూరభీష్ములు; బద్ధవైరు
లైన, శిశుపాల, కంస, ధరాధినాథు

లఖిలగోపాంగనామముల నద్భుతముగ
చేరినామోక్ష మీనామచింతనమున.

వి—నాథా! కృష్ణనామముకాదు.

గా—(చిన్నబుచ్చుకొని) అదేమి? విష్ణుప్రియా! అట్లనుచున్నావు? కృష్ణనామము నీకు వెగటయ్యెనా? నాకైనను నీకైనను కాదా? నా కిష్టమైన పదార్థము నీ కయిష్టమైనదా?

వి—అయ్యో! నాయందుఁ బొరపడకుఁడు. కృష్ణనామము మీకు ప్రియమే—నాకు కృష్ణనామముకన్నను ప్రియమయమగు నామ మొకటికలదు.

గా—ఏమి లోకమునం దట్టిదిగలదా? ఏది?

వి—పరమపవిత్రమగు మీనామధేయమే!

గా—(నవ్వి) అట్లనా? కృష్ణనామముకన్న నిం దాధిక్య మేమున్నది?

వి—మీ రెఱుంగ రేమో? అందుగల నాధిక్యత, అందుగలమహిమ, అందుగల యానందము, నిత్యముధ్యానముచేయు నా కనుభవనీయమే. సతులకు పతులేగదా గతులు. పతిసేవకన్న సతికి సతీసేవకన్న పతికి—వేరు లేదుగదా. భర్తృధ్యానము—భర్తృసేవమాత్రమే నిత్యానందము నొసఁగుచుండ, ప్రత్యక్షమైనమై భర్తకన్పించుచుండ కనుపించని కృష్ణుని నే నేలధ్యానింపవలయును? నాకు సర్వము మీరే.

సీ. బృందావనంబట యెం దున్నదో యేమొ?
తలప నా కిదియె బృందావనంబు
యమున యెచ్చోటనో యది యేల? మీపద
క్షాళితోదకమె, నాపాల యమున!
దేవకీదేవి యేదేశమో? నిన్ గాంచు
దేవకి మీశచీదేవి నాథ!

వసుదేవతనయు డేవాడ చరించునో?

మీమూర్తి నాపాలకృష్ణమూర్తి

గీ. అట్టిభవనీయ దివ్యపాదాబ్జభవ్య
సేవనం బార్యధర్మంబు; పావనంబు;
మోక్షలక్ష్మీప్రదంబు; సంపూర్ణ సౌఖ్య
దంబు; నమృతంబు; ప్రత్యక్షదైవతంబు.

గౌ—(బుజ్జగించుచు) ఇటులనె ఒక్కొక్క యిల్లాలు హృదయమునందు భర్తృనామమ్ము జపియించి, భర్తృపాదపద్మసేవచే భక్తి సంభరితయైనచో నేగృహస్థుని సంసార మింపుగానుండదు? ఏమిది! నేను స్పృశించిన మాత్రమున నిశ్చేతన్యయైయున్నది. ఈమె కెట్టి శైత్యోపచారంబులు చేయవలయునో! కృష్ణనామామృతము చెవిలో పోసెదను. (చెవియొద్ద కృష్ణా! కృష్ణా! యనును) ఇంకను స్మృతిరాలేదు. (చెవియొద్ద గౌరాంగ, గౌరాంగ, యనును)

వి—(స్మృతివచ్చి లేచి) నాథా! ఆనందము. ఆనంద మనుభవించు చుంటిని. అదేమో చెప్పుమన్నచో చెప్పలేను. చూపించు మన్నచో చూపించలేను. ఆయానందాకాశమధ్యమున మీరూపము కోటిసూర్యప్రకాశసదృశమై నాకు కాన్పించినది. అంతకన్న నే నెక్కువకాంతితో విరాజిల్లుచుంటిని. ఇంతలో నారూపము జ్యోత్స్నామయమై మారిపోయినది. చల్లని కిరణములు స్పృశించినవి. స్మృతివచ్చినది. మీముఖచంద్రమండలము కాన్పించుచున్నది.

(తెరలో—గోపాలకృష్ణా! గోపాలకృష్ణా!)

గౌ—మానిత్యానందుడు కృష్ణగానము జేయుచు వచ్చుచున్నాడు,

[నిత్యానందుడు భక్తులతో ప్రవేశించుట—గానము చేయు భక్తులను కౌగిలించుకొనును.]

గృహవ్యామోహమునకే నిన్ను విడిచి వచ్చిన [illegible] ప్రవేశించును.
(ప్రియవంక మాటను—ప్రియుండు [illegible] గృహమునకు [illegible] వెళ్ళిపోవును)
నిత్యానందా! [illegible] తెలియని చెప్పుచున్నావా?

సీ. భూమియందు [illegible]
[illegible] దే [illegible]!
సుఖమా [illegible]
[illegible]!
[illegible]
[illegible]!
[illegible]
[illegible]!

క. పుణ్య చేతాలన్ని [illegible]
కలిమియు [illegible]? శ్రీ [illegible]!
[illegible] సౌఖ్యములకు [illegible]
సౌఖ్యములుగా [illegible]!

కావున [illegible] ప్రయత్నము చేయుచున్నాను. వినుము. నీవు [illegible] వారనియు, [illegible] లనియు, నీ [illegible] ద్వైతు లనియు, వారు విశిష్టాద్వైతు లనియు, నీవు యోగ్య లనియు, వారు యోగ్య లనియు, నీవు బ్రాహ్మణులనియు, వారు బ్రాహ్మణులనియు నీవు నాస్తికులనియు, వారాస్తికు లనియు [illegible], ఇటువంటి [illegible] "ఓ ప్రియులారా! [illegible] ములు, [illegible] ములు, ఈయుద్యోగాభిమానములు, [illegible] భిమానములు, [illegible] నాభిమాన

ములు, ఈ బాంధుత్వాభిమానములు, క్షణికములు. పురుషార్థమును మరచితిరి—పురుషార్థమేమో గ్రహించుకొనుడు. పురుషార్థము పరమ పురుషుని సేవయే. ఇందులకు మీరు కష్టించవలసిన దేమియు లేదు. మీసంసారములతో—మీసంకటములతో—మీయిండ్లయందే 'కృష్ణా! కృష్ణా!' యని స్మరింపుడు. మీశరీరముల చెమ్మటలు పోయువఱకు మీ దేహస్మృతి నశించువఱకు భజనచేయుడు—మీరు చేయుడు—మీ బాంధవులచే, మీస్నేహితులచే చేయింపుడు" అనిబోధింపవలయును.

ని—మహానుభావా! మే మట్లుచేయునప్పు డెవ్వడైన నడ్డగిలిన నో నేమి చేయవలయును?

గౌ—ఏమిచేయవలయునా? వారలు తిట్టినను మరల తిట్టరాదు. వారు బాధించినను మరల బాధింపరాదు. భక్తిరసము వారిచే త్రాగింపవలయు. మీశాంతరసముచే వారి క్రోధం బణచివేయవలయు. మీ రసూయ చూపింపరాదు. వారి అసూయలను లెక్కింపరాదు.

సీ. కటకులై మొఱకులై కరవాలములు బూని
పడనిండు మీపైన భక్తులార!
దుడుకులై వెడగులై దుండగీండ్రనుబూని
పడనిండు మీపైన భక్తులార!
తులువలై పలువలై దోర్దర్పమునుబూని
పడనిండు మీపైన భక్తులార!
విరసులై దురుసులై విప్రవర్గమునూని
పడనిండు మీపైన భక్తులార!
గీ. కక్షలే ప్రధానమ్ములుగాగ మూర్ఖ
పాళిఁబడనిండు మీపైన భక్తులార!

శాంతమే ప్రధానమ్ముగాఁ జల్లనైన
భక్తి రసధారఁజల్లుడో భక్తులార!
అప్పటికని మిమ్ము బాధింపవచ్చుచో,
గీ. వారిపాదాలపైబడి వారిజాక్షు
డొక్కఁడే రక్షకుఁడు, కృష్ణుఁ డొకఁడెవైన
మతని భజయింపు డని బ్రతిమాలుకొనుచు
మీర లాశీర్వదింపుడు వారి నెల్ల!
పాడుడు. భజన జేసికొనుచు పాడుడు.
(నిత్యానందుఁడుఁభక్తులు పాడుకొనుచు నిష్క్రమింతురు-తెరి పడును.)

రంగము—2.

నవద్వీపపట్టణము—కొత్వాలుమాధవునిగృహము.

[మాధవజగన్నాథులు త్రాగుచు, తూలుచు, కూర్చుండియుందురు.]

నిత్యానందుడు—(ప్రవేశించి) బ్రాహ్మణోత్తములారా! ఒక్కపరమార్థము చెప్పెద నాలకింపుడు. ఆయుష్ప్రాయములో సగంబు తమోగుణాక్రాంతమగు నిద్రావస్థయందు వెచ్చమగుచున్నది. బాల్యముక్రింద పదునేనేండ్లు వ్యర్థమైపోవుచున్నవి. మిగిలిన దానిలో కొంత వార్ధక్యపిశాచమునోటవేయవలసియున్నది. ఇక యౌవనమునందారేడులైనను శ్రీకృష్ణభగవానుని భజంపవలదా? క్షణికములగు శరీరసుఖములకు మీ రింత భ్రమపడియెద రేల?

జ, మా—అట్లనా? (కన్ను లెఱ్ఱ చేయుదురు)

ని—అయ్యలారా! నాపై నలుగకుడు. నాపయి కన్ను లెఱ్ఱ జేయ నేల? కామ క్రోధ లోభ మద మాత్సర్యములపై కన్ను లెఱ్ఱ

చేయుదుము. అయ్యో! ఇట్లున్నదా? మా ప్రభుత్వపుటుద్యోగము
లేదా? సమయమునకు స్ఫురించదే! శరీరాభిమానము విడచుచు.
కృష్ణకీర్తనము చేయుచు తిరిగి ప్రవేశించుచుండెను.

మా—సేవకా! నీకును లోపల కెట్లు రానిచ్చితివిరా? (సేవకుని గొన్ను
దును.)

ని—వాని నేమి చేసెదవు స్వామీ! నన్ను రానిచ్చిన దోసమేల? నన్ను
దండింపుము. ఇక్కడికి రమ్ము కృష్ణా! యనుము. తెలియని యతని
చేయుచున్న వానిని దండింతురా?

మా—నీవు చదివిన వాని చదివిన వానితో నిట్లు స్నేహము చేయుదువా
చాలక నన్ను కూడ చెరుప వచ్చితివా? నీయభ్యాసము నీ కిట్టి
కట్టి సిద్ధాంతము నేర్పెను. నీకు భక్తి యుండెనా వచ్చితివా?
చాలులే! (చెవిపట్టి గెంటును.)

ని—తాకినను గుంటిమము. ఇక్కడికి 'కృష్ణా' యనుము. ఈయుద్ధరు
మాయగ మానామామృతమును గ్రోలరాదా?

జ—నీవు చేసిన తప్పేమి? నీకు తగిన శిక్ష పొందితివి. ఆ మరల నారాం
శము నీ కేమి తెలియునురా? పో. (గెంటును.)

ని—పోయెదను—కాని,

గీ. కాళులబట్టి మీము ప్రణతులతో మ
నసుకు మీరొక్కసారి 'కృష్ణా' యనుండు (ఈ)
అనుచుసందర్శి మీపాపవనజములను
విడువజాలను విడువను విడువనిక! (గట్టిగా పట్టుకొనును.)

మా—(తన్ని) ప్రాణముల కాశవదలుకొనివచ్చితివా? మేము కాగు
పడినను వదిపోయినను నీకే దాలరురా? నీకో ఈసీసాతో
నీముఖము బ్రద్దలుకొట్టెదను. జాగ్రత. పోయెదవా లేదా?

నిత్య—గీ. కొట్టుడయ్య తిట్టుడయ్య కోయుడయ్య
చీల్చుడయ్య రక్తంబును చిమ్ముడయ్య
తల పగులగొట్టుడయ్య చింతిలనుగాని
కృష్ణనామసారపిల్వు డెత్తితిమీరు.

మా—అదిగో-అదిగో! విష్ణుప్రియ-విష్ణుప్రియ.

(విష్ణుప్రియ బల్వంతముగా త్రోసికొని రాబడును.)

ని—హా! విష్ణుప్రియా! మాతల్లీ! నీకెట్టిగతిపట్టెను? (అడ్డముపోవును)

జ—నీకెందుకురా! మాగొడవలలో నీజోక్యమెందులకురా?

మా—తొండమువిడి యూసరవెల్లియైనట్లు పీడ మరింత రెచ్చిపోవుచున్నాడే. దీనితో బుద్ధివచ్చుగాక! (సీసాతో కొట్టును.)

ని—(రక్తముచిమ్మ- 'కృష్ణా!' 'కృష్ణా!' యనును.)

మా—పోవేమిరా! శనిగ్రహమువలె మావెంటబడితివేమిరా! ఇదిగో ఈతడవ నీప్రాణముల కాశవదలుకొనవలసినదే. (మరల సీసా విసరిపోవ)

జ—(అడ్డమువచ్చి) అన్నా! ఆగుమాగుము. వానిగొడవ మనకేల? వాగినాగి వాడేపోవును. పిచ్చికిపై బ్రహ్మాస్త్రమా! చచ్చిన వానినే చంపనేల?

[గౌరాంగుడు పాడుకొనుచు ప్రవేశించును.]

శ్లో. మయిప్రసాదం, మధురైః, కటాక్షైః
వంశీనినాదానుచరై ర్విధేహి,
త్వయిప్రసన్నే కిమి హాపరైర్నః—కృష్ణా!
త్వయ్యప్రసన్నే కిమి హాపరైర్నః?

ఉ. నీవు ప్రసన్నదృష్టి కరుణించిన, నాగుణమెట్టిదైనియుఁ గా
బావనమౌను నీకృపకు పాత్రముగాక చరించువేళ, నక

గావగిజాలకెవ్వరును కావున వేణుదివానుసారి లీ
లావహావిహాకటాక్షమున లాలనజేయుము నందనందనా!

(పరిస్థితులు గమనించి, మాధవజగన్నాథుల చూచి)

సీ. హరినామ సుధగ్రోలు డహరహంబనిమీకు
చెప్పినందులకు శిక్షించినారో!
సంసారదావాగ్ని జల్లారు ననిమీకు
చెప్పినందులకు శిక్షించినారో!
భక్తజనులగూడి భజన చేయుడటంచు
చెప్పినందులకు శిక్షించినారో!
క్రోధోరగముబట్టి కోరదీయుడటంచు
చెప్పినందులకు శిక్షించినారో!

గీ. బ్రాహ్మణులెమీరు? బ్రాహ్మణత్వమిది యెవిదొ,
పలికెదనిపుడు నేను మీపాలబడుట
ఇట్టిసాధులబట్టి హింసింతు రౌర!
ఔర! మీపనుల్ మీకు మేలౌనుగాక!

ని—మహానుభావా!

గీ. ఉభయుల నిందసేయుట కొప్పుకొనను
మాధవుడునాకయితగాగ మండలించి
అడ్డగించి, తప్పనిచెప్పి, ఆసువులిచ్చి
నన్నుగాపాడె నీజగన్నాథు డిపుడు!

గౌ—అట్లనా—మానితిపైన ప్రేమామృతము చల్లినది నీవేనా ?
రమ్ము. ఒక్కసారి కౌగిలించుకొననిమ్ము. (జగన్నాథుని కౌగి
లించుకొనసతడు)

జ—"కృష్ణా!" యని (స్మృతితప్పి క్రిందపడును.)

వి—(విసరుచుండును.)

మా—(గౌరాంగుని చూచి) ఆహా! ఈమహాత్ముని చిన్ననాటనుం డియును చూచుచున్నవాడనేయైనను నేడేమో క్రొత్తగాకా న్పించుచున్నాడు. ఆతేజస్సు—ఆలావణ్యము—ఆసౌందర్య ము—ఆశాంతము—ఏమిది! వీరిని చూచుటయేతడవుగ నాశరీరము పుల్కరించుచున్నది. నాపాపములో—అవిగో నాపాపదేవతలు—అనాడు నేచెఱబెట్టిన స్త్రీ—నాపైదుము కుచున్నది—అదిగో—నాడు నేశాక్షపెట్టిన బ్రాహ్మణుడు —నాపై కురుకుచున్నాడు—ఏమనుచున్నారు? ఆయనను సేవించుటవలదా? అట్లే సేవించెదను. నన్ను విడనాడిపోవు దురా? ఏమి! నాపాపములు బయలుపెట్టుమనుచున్నారా? ఒకటియా? రెండా— తలంచుకొనిన గుండెలుజల్లుమను చున్నవి.

గీ. ఘోరపాపాంధకారమగ్నుడను, నిన్ను
నీవశక్యతే ద్వార్యు విస్మయాత్మ,
యిపుడు కన్నీళ్ళతోడ నేనిదె తదీయ
పాదకమలంబుల కడిగెదవాడ దేవ!

క్షమించకున్న మీపాదములు విడువను.

గౌ—నీవెవరియెడ నపరాధమొనర్చితివో వారిపాదములపై బడుము.

మా—(నితిపాదములపై బడును.)

ని—నాయనా! భయపడవలదు. ఈమహాత్మునిదృష్టి ప్రసారముచే నీపాపములు హరింపబడినవి. (లేవదీయును.)

మా—(విష్ణుప్రియపాదములపైబడి) అమ్మా! విష్ణుప్రియా! అపరాధి నైతిని. క్షమింపుము. క్షమింపుము.

వి—నాథా! మీకృపాపాత్రుడే—రక్షింపుమని వేడుచున్నాడే!

గౌ—మాధవా! చూచితివా! ఎవనిని బాధించితివో వాడే నిన్ను రక్షించినాడు. ఏకాంతను చెఱఁబట్టించితివో ఆకాంతయే నీ యెడ జాలిబడుచున్నది.

గీ. మాధవా! రమ్ము మనలోనమనకు నెపుడు
పోరుపుతేలేవు భజనసల్పుదముగాక!
ఇంపుమీరంగ నను గౌగిలించనిమ్ము
అప్పటికిగాని తృప్తికాదయ్య నాకు! (కౌగిలించుకొనును)

మా—(స్మృతితప్పి, 'కృష్ణా' యని పడును)

ని—కృష్ణపరమాత్మకు జే!

(తెరపడును.)

రంగము—3.

నవద్వీపపట్టణవీధి.

[ప్రవేశము:—శంకరశాస్త్రి, నీలకంఠశాస్త్రి.]

శం—ఒరేయి! నీలకంఠం! ఇక మనపరువు దక్కేటట్లులేదురా! ఎక్కడచూచినా గౌరాంగుని పేరే! ఎంతమంది కుంటివాండ్రు, కుష్ఠులు, గ్రుడ్డివాండ్రు, బాగుపడిపోవుచున్నారురా! ఏదో మంత్రమున్నదిరా వాడిదగ్గర. పైగా ఇదివఱకు మనకువచ్చిన గౌరవము, మనము సంపాదించుచున్న శాలువలు అన్నీ యిప్పుడు గౌరాంగుని పరమైపోవుచున్నవిరా. అదిగాక వాడు భజనచేస్తూయుంటే చూచినవాళ్ళందఱూ అందులో జేగటమే మన అద్వైతం అర్థాన్నం చేసి మొన్న పీడుకూడా వాడితో చేరి 'హైహై' యని చిందులుద్రొక్కుచున్నాడు. నేనుపిల్చి చీవాట్లువేస్తే అప్పుడువచ్చాడు.

నీల—మనవీధిలో రాత్రి ఎవరూ నిద్రపోలేదు. తెల్లవార్లూ ఒకటే భజనలు—ఒకటే కోలాటలు—ఒకటే కోలాహలములు—పిల్లపెళ్ళిళ్లు చిందులు. ఇదేమిటోగాని నిన్న నేను పూస్తే నాకు గూడా చిందులుద్రొక్కాలనిపించింది.

శం—నీకేమి మొన్న [illegible] నారాయణదాసువచ్చి ఏమేమో చేసి నాడు. నేను గమనింపనే లేదు చూచుచునా!

నీల—సరేగాని. [illegible] సూర్యాస్తమయము. [illegible] వేసు కొన్నావా! [illegible] నాన్నగారు [illegible] త్రిప్పివేస్తు న్నారు. [illegible] మనకు [illegible] తున్నారు.

శం—నాస్తికమతసభలోనేనా? నిన్న మూడునాలుగుపుస్తకాల్ని వ్రాసి పడిపోయినాను.

నీల—[illegible] చేస్తున్నారు. [illegible] [illegible]?

శం—అమృతసింగయ్యగారు వచ్చినారట. [illegible] వచ్చినాడేమో! దాని కేంగాని, [illegible] చేస్తుకోవాలో? [illegible] కి పోగుచేసి వేషాలేయించి [illegible]—ఒకతె రాధట—ఒకతె రుక్మిణట—ఒకతె సత్యభామట—తనేమో కృష్ణుడట—[illegible] కృష్ణవేషము వేసుకుంటాడుట నూరిపోవా లట.

నీల—నీకెలా తెలిసిందిరా!

శం—ఎలాగా! రాత్రి మా ఆవిడ వాళ్ళతో వచ్చింది. [illegible] కావా లన్నట్లు కూర్చుంది. ఇక వీళ్ళ మువ్వురు బ్రతుకు లేదు [illegible] ముటా! [illegible] నీలకంఠం! [illegible] సాధించే ఉపాయం చెప్పు

నీల—మనము మాధవజంగం నాయనలకి చెప్పకుండా లాభం లేదు. ఇది

పలుకు భజనలుచేసేవార్ని తన్నేవారు. ఇప్పుడు భజనలుఆపేవార్ని భజనలుచేయుండని బ్రతిమాలుచున్నారు. మనము ఖాజీసాహేబువారిదగ్గర మొఱబెట్టుకుందాం. ఇంకాకొంత మందిని పోగుచేసుకొనిపోదాం.

శం—ఎలాగైనా పిణ్ణెఉూళ్లోనుండి లేవగొట్టితేగాని మనపలుకుబడి యుండదు. ముహూర్తం కావలిస్తే వాడేచెప్పాలట. బ్రాహ్మణార్థమునకు బ్రాహ్మడుకావలిస్తే వాడుపంపించాలట. మంత్రమునకు వాడేపంపాలట—వాడుపంపితేనేగాని వీళ్ళు వీళ్ళతాతలు పవిత్రంగారట. (ఆలోచించి) సరేనేపుడయము అందరంగలసి సాహేబుగారిదగ్గరకుపోదాం—ఒరేయినీలకంఠం! అక్కడమాత్రం నీవేమాట్లాడాలి.

నీల—అందుకుసందేహంఎందుకు! అంతా నేచేస్తాకాదూ—వెడదాం రండి. (నిష్క్రమింతురు.)

రంగము—4.

నవద్వీపపట్టణము—ఖాజీసాహేబాస్థానము.

[ఖాజీ, ప్రధాని, శంకరశాస్త్రి, నీలకంఠశాస్త్రి ఉచితాసనముల కూర్చుందురు.]

ఖాజీ—ప్రధానీ! నిన్నవచ్చిన మహజరు చదువుము.

ప్రధాని—మహాఘనతవహించిన సాహేబుగారికి నవద్వీపపట్టణ కాపురస్థులు, పండితులు వ్రాసుకున్నవిషయములు:—మావీధులందు గౌరాంగుడను పిచ్చివాడు రాత్రింబవళ్లల్లరిచేయుచు సంచరించుచుండుటచే మాకు నిద్రాహారములులేకున్నవి. ఆ పిచ్చివాడు పిచ్చిపిచ్చిగా భజనలనిపేరుపెట్టి, కొంతమంది యువకులను తనవలలోవైచుకొని మమ్ములను భయపెట్టుచు

న్నాడు. మామతము పాడగుకాలమువచ్చినది. మాయిండ్లు దోచుకొనిపోవుదురను భయముకలుగుచున్నది. తమరు విచారించుటకు ప్రార్థించుచున్నాము. చిత్తగించవలెను.

నీలకంఠశాస్త్రి.

ఖాజీ—సరే. శాస్త్రులవారూ! ఇందులో మీమతమునకుగాని, మీ సంఘమునకుగాని ప్రమాదమువచ్చున దేమియు లేదే!

నీల—ప్రభూ! మామత మెట్టిదనగా తమరు ముందుగా వినవలయును. సందడులుసేయక, భజనలుగావింపక, అల్లరులునలుపక, చిందులుద్రొక్కక, సకలాంతర్యామియైన భగవంతుని మనస్సునందే ధ్యానముచేయవలయును. గౌరాంగుడు ఇందులకు విరుద్ధముగా ప్రవర్తించుచున్నాడు. కావున మామత ముద్ధరించి మాయందు దయయుంచుడు.

ఖా—సరే. భజన లాపుదలచేయించుటకు కొత్వాలులగు మాధవ జగన్నాథుల కిప్పుడే ఆజ్ఞాపత్రికల పంపించెదను. మీరుదయ చేయుడు.

శం—దేవా! చెప్పుటకు సిగ్గగుచున్నది. మాధవజగన్నాథుల నిన్న ఆతడే వారినివలలోవైచుకొన్నాడు. అందువలననే మామతమున కింతకష్టముపట్టినది.

ఖా—మాధవజగన్నాథులకు మీ మతసాంప్రదాయములు తెలియవా?

శం—తెలియకేమి? గౌరాంగుడు లంచమిచ్చి వారిని మెదలకుండా చేసినాడు.

ఖా—అట్లయిన నేనే తగినజాగ్రతచేయించెదను. తమరు దయచేయుడు. (నిష్క్రమించును.)

శాస్త్రులు—సలాములు. (నిష్క్రమింతురు.)

౨ ౦ గ వ ము—౭.

సదస్యకృత్యము—నామసంకీర్తనము.

[గోపాల నామ, కృష్ణనామ, నారాయణనామ, భక్తుల

భజనలయము నందు.]

ఖమాసు రాగము—ఆదితాళము.

ప—శ్రీవేణుగోపాల, శ్రీకృష్ణగోపాల, ఘననాయక శ్రేయా—దయాదేవా।

అ—దేవకీసుకుమారా, శ్రీనంద కుమారా, గోవర్ధనోద్ధారా, గోప

యువతీజారా।

చ—గోకులానందనా-గోపీ జనమోహనా, శ్రీధర మురహరా,

శ్రీరుక్మిణీసత్యభామా।

కోటిమదనసుందర, సురమునిజనహృదయ-శ్రీకరదివ్యగాత్రా ము

శ్రీజయమంగళనామా।

పాపవిదారణా, పరమాత్మ భావా, నారదప్రియనామా,

భక్తియోగక్షేమ—శ్రీవేణుగోపాల.

గా—భక్తులారా! కృష్ణనామప్రభావము వినుడు.

గీ. అగ్రజునియెడలగల, యుక్తి, అగ్రజాతి

భాగవతులకు తెలియునే? భక్తులార!

మహిమ తెలియక కృష్ణనామము నచట,

పాపసంఘము ముప్పుడే మర్చిపోవగలదె?

ఆకారణంబుననే కొందఱు తమకొడుకులకు గోపాలుడనియు, శ్రీకృష్ణుడనియు, శ్రీరామచంద్రమూర్తియనియు, నారాయణుడనియు, పేర్లుపెట్టుకొని పిలుచుకొనుచు తరింపుచున్నారు. ఇందుల కజామిళుని చరిత్రయే తార్కాణము—మనయొక్కమాట—కొలదినాళ్ళలో మనమందరమును అన్ని దేశములకు పోవలసియుండును. కావున మీ

వచోధోరణి నెఱుంగగోరుచున్నాను, నిత్యానందా! భక్తినిగురించి యుపన్యసింపుము.

ని—తమయాజ్ఞ నతిక్రమింపజాలను. సోదరులారా! వినుండు నేను మీకన్న నేవిషయమునందును నధికుడనుగాను. మన్నాథుని యాజ్ఞానుసారముగఁ జెప్పుచున్నాఁడను. భక్తి రెండువిధములని నా అభిప్రాయము (1) భగవంతుని కుమారునిగా భావించి మనము తరించుట—అనగా, శ్రీకృష్ణుండు తమ బిడ్డయని యశోదానందులు, దేవకీవసుదేవులు, లాలించి, ప్రేమించి, అతనితోడిదేలోకమని భావించి, ఎట్లు మనలి తరించిరో ఆవిధమున మనమును తరించుట. కృష్ణవిగ్రహమును కుపచర్యలు గావించిగాని, లేక మన శిశువులకే కృష్ణునిపేరుపెట్టుకొనిగాని లాలించి తరించుట (2) ఇక రెండవమార్గమేమన—భగవంతుడు మన స్నేహితుడనిగాని బంధువనికాని భావించి తరించుట- అర్జునాదులు కృష్ణుని ముఖ్యస్నేహితునిగా భావించి, ఒకరి రహస్యము లొకరుచెప్పుకొనుచు ఒకరిపై నొకరు ప్రేమ కలిగి, శరీరములు వేరైనను, ఆత్మలొక్కటియని భావించినట్లు, మనము భావించితరించుట.

గా—ప్రియా! నీయూహలను తేటబఱుపుము. నీవును దేశదేశమ్ములకరిగి స్త్రీలోకమున కాదర్శకప్రాయముగా నుండవలయును,

వి—నాథా! నాకుదోచిన దొక్కటియే విషయము. మనకును భగవంతునకును, భార్యాభర్తలకుండు అనన్యసామాన్యమగు ప్రేమ. జీవాత్మలము మనమందరము భార్యలను—భగవంతుడు భర్త. మనమందఱ మస్వతంత్రులము. ఆయనస్వతంత్రుడు. కావున నామహానుభావుని, రాధ-గోపికలు, ఎట్లు ప్రేమించిరో అట్లె మనమును ప్రేమించి, మోహించి, తరిం

చుట. ఇదియే గొప్ప భక్తియని నామతము. కాని స్త్రీలకు మాత్రి మీగొడవ లనవసరము—వారికి కేవల భక్తపాద సేవచే మోక్షము లభించును.

(తెరలో) ఓనవద్వీప పట్టణవాసులారా! మన ప్రభువగు ఖాజీ సాహెబువారియాజ్ఞ వినుడు.

గౌ—(ఆశ్చర్యముతో) ఏమని ప్రభువువారి క్రొత్తశాసనము?

(ప్రధానిప్రవేశించి ఆజ్ఞాపత్రమిచ్చును. నిత్యానందుడు చదువును.)

ని—నేడు మొదలెవ్వరును తాళములువుచ్చుకొనిగాని తప్పెటలు పుచ్చుకొనిగాని, ఒకరుగాని, నలుగురుగాని, కలసి చిందులుద్రొక్కకూడదు. భజనలు చేయకూడదు, ఇద్దరుగాని ముగ్గురుగాని కలసి ఒకచోట నిలువబడరాదు. కేకలు వేయరాదు. ఎవరియింటియందును శబ్దము కలుగరాదు. గ్రామమంతయు నిశ్శబ్దముగా నుండవలయును. ఇందుల కతిక్రమించువారు విచారణలేకయే కారాగారమునందుంచబడుదురు.

ఖాజీసాహెబు

గౌ—దేవా! ఇదియేమాజ్ఞ?

ప్ర—ఈయుత్తరువు మీమూలముననే కలిగినది. మీరు వీధులవెంట నల్లరులు చేయుచున్నారని మీబ్రాహ్మణులలో కొందఱు ఫిర్యాదు చేసినందున-

గౌ—అట్లయిన మేమింటిభజనలు చేసికొనకూడదా? అందఱమొక్కటై కరతాళధ్వనులచే పరమాత్మను పిలువకూడదా? ఇందువలన ఇతరులకేమినష్టము? ఆయనవిగ్రహ మారాధించుటకును, ఉత్సవములు చేయుటకును సెలవులేదా?

ప్ర—నాకిదియంతయు తెలియదు. ఖాజీదగ్గర మొఱబెట్టుకొనుడు (పోవును.)

గా—మొఱబెట్టుకొనుట కకార్యమును మేము చేయుటలేదే?

గీ. ఒకరి కపకారమూహింప మొకరవాత
ఒకరికై మేలె యోచింపు చుందుమెపుడు.
ఒకరిపట్లెట్టి దూషింప మకట! మనమి
ట్లేల? మొఱబెట్టవలయునో యేమెఱుంగ!

హా! గోపాలకృష్ణా! ఏల యిట్టిశాసనము ప్రభువ వ్రాయజేసితివి. నీకు గాని, నీభక్తులకుగాని, దాసానుదాసుడనై యుంటినే!

ని—మహానుభావా! ఇవి యన్నియు మనప్రభుప్రజల మేలుకొఱకే! ఇట్టి కష్టములున్నగాని ప్రజలలో నుద్రేక ముద్భవించదు. ఉద్రేకము కలిగినగాని సంఘ మొక్కటై యేకార్యమును సాధింపజాలదు. శాసనోల్లంఘనమే ప్రధానాచరణీయము.

గా—శాసనోల్లంఘనమైన- యేమో. నాకు తెలియదు. కాని, నాకృష్ణుని బాసి నేనుండలే నయ్యా!

సీ. నాప్రభువు, నాచెలిమికాడు, నామనోహ
రుండు, నాశ్రీ, నన్నేలుచుండువాడు,
మువ్వగోపాలుడా జగన్మోహనుండు,
నాదినోద్ధారపిల్వక బ్రతుకు జెల్లు.

కృష్ణా! నీయెడల నే నేమపరాధ మొనర్చితినయ్యా!

శ్లో. నిబద్ధముగ్ధాంజలిరేష యాచే
నిరంధ్రదైన్యోన్నతి ముక్తకంఠమ్
దయాంబుధే దేవ! భవత్కటాక్ష
దాక్షిణ్యలేశేన సకృన్నిషించ.

ఉ. వేమరు కేలుమోడ్చి నినువేడెద నేనెలుగెత్తి యిత్తఱిన్
నామొఱయాలకింపు, కరుణానిధి! దీనశరణ్యా, సంతతో

ద్దామ భవత్కృపారస సుధా మధురాబ్ధితరంగ పాళిలో
నేమికొ౦అంత? నాపయి ఒకించుకనించిన నందనందనా!
హాగోపాలకృష్ణా! నీముఖారవిందమేమి? నీబాల్యమేమి? నీకటాక్ష
మేమి? నీచిరునవ్వేమి? నేను నిన్నువిడువను. విడువజాలను. ఎన్నిశా
సనములు నీవు పరిసమాప్తిజేసినను సరియే. నిన్నుగూర్చి దేశదేశము
ల, వీధివీథుల, ఇంటింటచాటింపకమానను.

శ్లో. తత్ కైశోరం తచ్చవక్త్రారవిందం
తత్ కారుణ్యం తేచలీలాకటాక్షాః
తత్ సౌందర్యం పాచమందస్మితశ్రీః
సత్యం సత్యం దుర్లభం దైవతేషు.

శా. ఆకారుణ్యకటాక్షవీక్షణము, లాయాందపులేశాస్త్రియు, మా
ఆకారద్యుతి, అదరస్మితముతీరా, మోముచక్కందనం,
గాకెంజాయపదంబు, లానవల మొదమ్మాగంబు, లేవేళ్ళులా
దేకాలంబున లేదు లేనుచు నే నా దేనిజాటించెదన్
(అవనుదైయుండును. భక్తులుపచారములుసేయుచుండ తెరపడును.)

రంగము—6.

నవద్వీపపట్టణవీధి.

(భక్తుడును-వెనువెంటసిపాయియు.)

భ—అయ్యో! ఎంకష్టమొంతకష్టము. భజనలుజేసినందులకే శిక్షలు
పోసలయునా? గౌరాంగుని ముద్దుమొగము గాంచినంతట
నే వానినోటబియ్యని కృష్ణనామము వినినంతటనే, తన్మయు
లమగుదుమే? ఆసుఖంబింక ననుభవింపము కాబోలు!

సి—అరే- పదవోయి- వాడికి ఇదే గతిపట్టుతుంది. (నిష్క్రమిం
చును.

మరియొక భక్తుడు - సిపాయి.

భ—పరిభవాస్పదులనుకొందంతలు చేసి మీయిష్టానుసారముగా చరించె దవేమిరా? మామతముమాది! మీమతముమీది మీకుదే వుడు లేడటరా? మీరుభజనచేసుకోరుగా, మేముచేసుకొంటే తప్పా.

సి—తప్పే, ఒప్పే; నడవోయి (కొట్టును.)

భ—హా! గోవిందా! బాధ! బాధ!

సి—వాంఛినదియిదే. నడవోయి, (నిష్క్రమింతురు.) *

[నీతి—రంగమున ప్రవేశించును.]

నీతి—మహాత్మా! ఇప్పటికి సుమారు ముప్పదివేలమంది యజ మానులు క్షీణించినారు. ఊరంతయు నిర్గులపడియు న్నది. ఏమిద్రవ్యమును దొంగిలింపరా? నేనో కేనో మాక వచ్చుచున్నారు. వినుడు పౌరుల నిర్బంధముచూపువారేయుం డరు. ఇకమీదట మనకేమి నాశనము రాకుండచేయువారే కనుపిం చరు.

మ. పలుకన్ రాని మహాపరాధములకున్ గాలమ్మె భక్తావళి; న వ్వులకున్ దావయిపోయె మీప్రసిద్ధి! ఘోరపుణ్యపాపసంహారయత్నమై

* (ఇచ్చట సిపాయీలుచేయు దౌర్జన్యము పలుకు లనేకవిధములుగా చూపవచ్చును.)

1 స్త్రీలను చెఱబెట్టించుటకై ప్రయత్నములు.

2 భజనచేయువారిని బాధించుట.

3 నామములు ధరించువారిని కష్టపెట్టుట.

4 ఇండ్లలో వస్తువులు మైలవేయుట.

5 సాధువులను కారాగృహము పాలుచేయుట.

నిలిచెన్; పండితులెల్ల గేలియొనరన్ నిజభక్తులన్ జామమా
టలకున్ జొచ్చిరి; దేవ, యిట్టియెడ కష్టంబెట్లు గట్టెక్కునో?

శా. మీదాంపత్యమునందు భక్తిమెయి, స్వామీ, భక్తవారంబు లె
ల్లో వైన్యంబునఁ గోర్చి, కృష్ణభజనోద్యోగాను సక్తాత్ములై
మీ దేభారమటంచు కొందరముమిమ్మగొల్చుచున్నారమో
భూదేవోత్తమ! మమ్ముఁ దావక కృపాంభోరాశిలో ముంచవే!

గా—(చిరునవ్వుతో) నేనేమిచేయగలను. నేనును నీవలెనే ఆకృష్ణప
రమాత్మకు దాసానుదాసుండనే!

గీ. భక్తులఁ బరీక్ష జేయ, గోపాలకృష్ణు
డిటులె, కష్టపరంపరలిచ్చుచుండు!
బాధలందోర్పు మనకుండవలయుగాని
శాంతసమయాల శాంతపరిసక్తి యేల?

ఐనను, ఐకమత్యము, శాంతము, ఆస్తికత, మనకుగలదేని, ఇట్టికష్ట
ములెన్నియైనను దాటగలము. కావున నాకొకయుపాయము తోచ
గట్టుచున్నది. కాని ముందీప్రశ్నకు సమాధానముచెప్పుము. మీకం
దఱకు, నిప్పుడు, పూర్వమున్న విశ్వాసము నాయందుగలదా?

ని—మాకందఱకట్టి విశ్వాసము, మాప్రాణములున్నంతవఱకుండు
నట్టిదే. మీరేమియాజ్ఞాపించినను చేయుటకు సిద్ధముగాను
న్నాము.

గా—అట్లయిన నేటిరాత్రి అందరును తమచేతులయందు దివ్వెలును
తమమొగంబులయందు నామములును, తమశిరస్సులయందు
నెమలిపింఛంబులును, దాల్చి ఏకగ్రీవముగా కృష్ణభజనచే
యుచు నావెంటరావలయును. తదుపరివిశేషములు నీవేమాచే
దవుగాక.

ని—మహానుభావా! అన్ని ఏర్పాటులు చేయుచుండెదను: స్త్రీలుకూడ రావలయునా!

గా—నాయందు విశ్వాసముగల ప్రతివారును రావచ్చును. నీవుపోయి అన్నియేర్పాటుల గావింపుము.

ని—చిత్తము. (నిష్క్రమించును.)

గా—కృష్ణా! ఏమేమో చెప్పి పంపివేసితిని. ఇకముందెల్లా మార్గదర్శకుడవై యుండుమా, యదుకులతిలకా, నీకంటె దిక్కెవ్వరును లేరుగదా!

చక్రవాకము—ఆదితాళము.

ప—యదుకులతిలకా ఎందుకునన్నియు ఎడబాస్తావురా! ఈశ్వర లోబ్రోవ.

అ—నడయుపనివని సగౌరవము వేడితి, చరణాంబుజములు సన్నుతి సేతురా ఆయదుకుల,

చ—వరమునిమనోహర వాంఛితఫలప్రద, వారిజాక్ష భంజన, సుగుణ సుధాకరపుణ్యనిధే, గిరిధరవరాశ్రిత గర్వాపహరణ, సన్నుత రించరావె, యదుకుల! (పాడుచు నిష్క్రమించును.)

రంగము—7.

నవద్వీపపట్టణము—రాజవీధి.

[ముందువిష్ణుప్రియయు, వెనుకభక్తులును, పాడుకొనుచు ప్రవేశింతురు.]

వి—మీరెవ్వరును భయపడవలదు. మీరు నాసోదరులు నేనుమీ సోదరిని. నేను ముందునడతును. ముందునాప్రాణము పోయినగాని మీప్రాణములు పోవుగదా- ధైర్యముతో రండు జే! కృష్ణపరమాత్మకు జే!

భ—కృష్ణపరమాత్మకు జే !!!

వి—నాయసలారా !

శా. లోలోనెచ్చటనేనిడాగి మనలన్ సుక్రిక్కించు కామాదులన్
లోలోనన్ నశియింపజేయగల బాలుండా జగన్మోహనుం
డేలా ? పైంగల్ల శత్రుసన్గముల వండింపగ రాడిందు ? మం
దాలన్ మేపుచు బృందలో నిలుచునో? దానిందు విచ్చేయునో ?

నిత్యానందుడు—(ప్రవేశించి) అమ్మా ! నీవు వెక్కకరుగుము అది గో సైనికు లాయుధపాణులై వచ్చుచున్నారు- నేనుముందుండును-

వి—నిత్యానందా, అట్లగాని, నేటిసమరమున నాదేసేనానాయక త్వమని నాభర్తగా రాజ్ఞాపించినారు కావున నేనేముందు నడుతును.

ని—అమ్మా ! ఆయన ఆజ్ఞలనతిక్రమించుటకు మాకెన్నరికి నిష్టము లేదు. అట్లేకానిమ్ము-

వి—ఆప్తినతమరు నా నాథునివెంట నుండుడు మేముముందునకు పోయెదము. అన్నలారా ! రండు-రండు అరుగో ఆయుధ పాణులు—

(నిష్క్రమింతురు)

గౌ—(ప్రవేశించి) నిత్యానందా ! ఏదీ విష్ణుప్రియ ?

ని—అదిగో మహాత్మా ! ఆసైనికులమధ్య నున్నది.

గౌ—నితీ ! పొరపడితివే? ఆయుధపాణులంటివే ? ఏవీ ? ఆయుధము లు అందరును భజనచేయుచున్నారే ?

ని—ఏమాశ్చర్యము- ఏమాశ్చర్యము? అందరును ఆయుధములు నేల బడవైచి విష్ణుప్రియకు సమస్కారములు చేయుచు భజనచే యుచున్నారు- సైనికులేమి ? కృష్ణభజనలేమి ?

గా—రమ్ము మనమేగి వారికంఠములలో పుష్పహారములువేసి చందనములంది ఉపచారములు చేయుదము. పాపము వారెంత అలసిపోవుచున్నారో చూడుము

ని—మహాత్మా! అదుగో మరల కోటనకొల్ల సైనికులు వచ్చుచున్నారు.

గా—కాదు, నిత్యానందా! కృష్ణభక్తులనుము. సైనికులను మాట నాచెవిని బడనీయుసలదు.

ని—ఔను మహాత్మా! మరలవీరును అల్లి ఆయుధములు నేలబడవైచి భజనగావించుచున్నారు- ఏమి నవద్వీప పట్టణానా స్త్రవ్యుల భాగ్యరేఖ! అదిగో విష్ణుప్రియయు నానందముతో వచ్చుచున్నది,

[విష్ణుప్రియ ప్రవేశించును]

గా—ప్రియా! ఎట్టిఘనకార్యమున కొడిగట్టితివి అందఱ నొకసారి భక్తలోకములోని కెట్లు మార్చ గలిగితివి ?

వి—నాకేమియు తెలియదు, ఇదియంతయు మీమహిమయే.

గా—కాదు బృందావనాధీశ్వరుని ఆశీర్వాదము. ఎట్లన నీవింతకు ముందు గోపబాలుని ఆలమేపుటమాని రమ్మంటివని భక్తులు చెప్పుకొనుచున్నారు. నీవు పతివ్రతవు కావున నాతడు భయపడివచ్చి ఆసమూహములో చేరి అందఱ హృదయముల మార్చియుండును—కాని ఖాజీసాహేబుదుగిలడా ?

వి—లేడు. ఆతడురానేలేదు.

గా—అట్లయిన నేనును నిత్యానందుడును చేరవచ్చెదము. మీరింట్లి కరుగుడు. ఇంకను భజనలాపవలదుసుమా!

(గౌరాంగుడు, విష్ణుప్రియు, చెరియొక వైపునకు నిష్క్రమింతురు.)

ని—ఏమి అదృష్టము! ఇక్లెన్నడైన జరిగియుండెనా?

సీ. మాటమాత్రమ్మునఁ గోటానకోట్లగా
కృష్ణభక్తులను రక్షించినాఁడు,
ఒక్కక్షణము యుగమైనట్లుగఁ గాలమ్ము
ద్రోసెడు భయముఁబోద్రోసినాఁడు,
కలిదీపికాప్రభల నీపట్టణమెల్ల
వెలుఁగోయిఁబనులు గావించినాఁడు,
ప్రాణగొడ్డములైన పరిపంథు లయిదేర
శాంతరసమ్మునే జల్లినాఁడు
గీ. కత్తులు, కటారులన్ బూని కంఠనాళ
ములను ద్రెంపఁగవచ్చిన శత్రువులను పుష్ప
మాలికలచేతఁ బూజించు మనసువాఁడి
తెంపుభక్తుఁడో? గాక, భక్తప్రభుఁడో?
బాల గోపాలకృష్ణ భూపాలవరుఁడో?.

(నిష్క్రమించును.)

రంగము—౪.

[నవద్వీపపట్టణము, ఖాజీసాహేబు స్థానము, ప్రధాని, ఖాజీమాత్రమే యుందురు.]

ఖా—ప్రధానీ! ఈ ఆశ్చర్యమేమి? అంతయు వింతగానున్నదే

ప్ర—నాకు నేమియు దోచకున్నది ప్రభూ!!!—అదుగో నిత్యానంద గౌరాంగులు వచ్చుచున్నారు.

ఖా—వారినిచ్చట బంధించినచో?

ప్ర—బంధించుటకు సేవకులేరి సైనికులేరి! నవద్వీపపట్టణమంతయు ఆమహాత్ముని ఆధీనమై యున్నది. ఆయనశత్రువులందఱును నేఁడాయనకు శిష్యులై యున్నారు. మనయుద్యోగులందఱును

ఆతనిభక్తులై యున్నారు. ఇప్పుడాయన యేప్రభువు. ఆయన యే సర్వాధికారి.

ఖా—అట్లయిన మనపాత్రిణములు?

ప్ర—ఆయన శాంతమూర్తి- అజాతశత్రువు. కరుణాలవాలుడు. మహాత్ముడు.

[నిత్తి, గౌరాంగుడు, ప్రవేశించుచున్నాడు.]

గౌ—సాహేబుగారూ!

ఖా—(వణకుచు) ప్రిధానీ—ప్రిధా- నీ

గౌ—సాహేబుగారూ! ఏమియు భయపడవలదు. వణకవలదు. మా తండ్రిగారును మీరును ఎట్టిసఖ్యమున నుంటిరో నేను విని యుంటిని. అట్లే మనము నుండవలయునని నాకోర్కె. ఎవరి మతమున వారుయుండవచ్చును. స్నేహముసకును మతము నకును సంబంధమేమియు లేదే!

ఖా—ఏమి! ఈతనియందు దివ్యకళకాన్పించుచున్నది. ప్రేమరసము మూర్తిభవించినట్లున్నది. అదిగో! శంఖము అదిగో! చక్రము కృష్ణుడే! నామనసునందేదో మార్పుగలుగుచున్నది. ఈతని సేవింపుమనుచున్నది. ధ్యానింపుమనుచున్నది. కౌగిలించుకొనుమనుచున్నది. అవశుండనై పోవుచున్నాను. ప్రధానీ, ఈత డైంద్రజాలికుడో, మహాత్ముడో, (పాదములపై బడును)

గౌ—కృష్ణా! యని స్మరింపుము. నాకానందము కలుగును (లేవదీయును.)

ఖా—ఏమి కృష్ణా యనవలయునా? నేను మహమ్మదీయుడనుగదా కానేమో! ఏమియు తెలియకున్నదే నాజిహ్వనాకు స్వాధీనములేదు కృష్ణా! కృష్ణా! అహా ఏమిసుఖము! గౌరాంగా

కౌగిలించుకొననిమ్ము (కౌగిలించుకొనును) (స్మృతినశింపఁ బడును.)

ని—(ఉపచారములు చేయును).

ప్ర—కృష్ణా యని కేకవేయుచు (పరుగిడును)

ఖా—(లేచి) ఆహాహా! ఏమి చల్లందనము! నాయనా నీవలన నాజ్ఞ స్మరించినది. నాఅపరాధములను మన్నింపుము! మరల కౌగిలింపనిమ్ము!

గౌ—నేడు తమరు మూడు వాగ్దానములు గావింపవలయును అట్లు చేసినచో కౌగిలింపనిచ్చెదను.

ఖా—మూడుకాదు, మూడువందలు చేసెదను. కౌగిలి! ఆనందము!

గౌ—మామా! ఒకటి, చెరలోనున్న భక్తులనువిడిపించుట. రెండు, వారికయిన నష్టపరిహారమొసంగుట. మూడు, వారిమతము జోలికి తమరు పోకుండుట.

ఖా—ఈ మాత్రమేనా? ఇవియొకయుపకృతులేనా? కేవలభక్త కుటుంబములై, లౌక్యసంబంధములేని వారికి జాగీరులను కూడ వ్రాసియిచ్చెదను.

గౌ—(కౌగిలించుకొని) మామా! అదృష్టవంతుడవు. ఆనందమనుభవింపుము.

ఖా—(అవశుడైపడుచు కృష్ణాయనును.)

గౌ—నిత్యానందా! కృష్ణ నామస్మరణ మహాత్యము చూచుచుంటివా? ఎట్టివారినైన నిట్టెలోబఱచుకొన గలదు.

గీ. అనలుఁడేభంగి ఘోరకాననముఁగాల్చు,
అనిలుఁడేభంగి మేఘంబులట్టె చీల్చు,
అటులె, కృష్ణనామంబు పాపాళిదుల్చి,
శాశ్వతానందమొసగూర్చు సాధుచరిత !!! (తెరపడును.)

రంగము—9.

గౌరాంగుని యిల్లు.

[గౌరాంగుడు, నిత్యానందుడు, విష్ణుప్రియ కృష్ణగానము చేయుచు కూర్చున్నారు—శ్రీవాసుడు వచ్చి కూర్చుండి భజన చేయుచున్నాడు.]

గౌ—శ్రీవాసా!

గీ. ఏ నెఱుంగుదు నీకష్ట మే నెఱుంగు
దును తనయు మృతి; యైన నెందును చలింప
కట్టి నీచిత్త మిట్టిదం చందరకును
తెలియజేయుటకై నేను పలుకుచుంటి.

గీ. ఇంటిలోన కుమారుని మృతి; విధిని;
భక్తిసంకీర్తనములలో కేగ భజనలిచట;
కష్టసమయమ్మునకు గూడ గిరాక నీదు
పతితపావనమైన గోపాలుభక్తి.

ప్రియా! చూచితివా! ఇంటియందు ఒక్కడే యగు బాలకుడు మరణించినను, ఈమహాత్ముడు విశాలభక్తితో వచ్చి, భజన చేయుచున్నాడు. 'భక్తియనినిట్లుండవలయు' 'భక్తుడన నిట్లుండవలయు' నని లోకంబునకు బోధసేయుచున్నాడు. శ్రీవాసా! నీతనయుని కళే బరమిందు దెప్పింపుము. ప్రాణములున్న వేమో చూచెదను.

శ్రీ—మహాత్మా! ఇంకెక్కడి ప్రాణములు! దానికేమి భజనలాపించి నామనస్సునకు నొప్పిగలిగింపకుము.

గౌ—ఏదీ శవమును దెప్పింపుము.

శ్రీ—(స్వ) ఈమహాత్ముని ఆజ్ఞలను తిరస్కరించుటకు వీలును లేదు. భజన విడనాడిపోవుటకు మనస్సునురాదు. (నిష్క్రమించి బాలునిశవమును దెప్పించిపెట్టును.)

గౌ—(శవముఁజూచి)

గీ. బాలభానుతేజ ప్రాణంబులున్నవే?
పలుకరావె? నిన్ను పిలుచుచుంటి!
నాన్న, అమ్మ, బంధులెన్నఁగ రానట్టి
దుఃఖమొంది, అడలుదురుకుమార!

[బాలుడు పైకిలేచి నమస్కరించి]

గీ. కృష్ణ! నీసమ్ముఖమ్మున నీశరీర
మును త్యజించి, యుత్తమజన్మముఁజె నహించు
వాడ; రక్షింపు; మన్మనోబంధురంబు
తావకపదాబ్జముల షట్పదవులుగాక!

(శవమై నేలవ్రాలును.)

గౌ—చూచితిరా! మరణమన మరియొకదేహమును ధరించుట. ప్రాత పుట్టంబువిడిచి నూతనవస్త్రమును నరుడు దాల్చుభంగి, ఈ దేహంబు విడనాడి జీవి మరియొకదేహంబు దాల్చును. మరణ మనగా మార్పుగాక మరేమియు లేదు. శ్రీవాసా! ధన్యుడవు. లోకంబునకు చక్కనియుపదేశమొసర్చితివి. ఆచరించి చూపించితివి.

గీ. అరయ నిహలోక కష్టసౌఖ్యములకన్న
అమరలోకంపు భోగభాగ్యములకన్న
కృష్ణభక్తి యెక్కుడని బోధించినావు
ఆచరణపూర్వకమ్ముగా ననఘచరిత!

అందరును ఒక్కసారి కృష్ణనామస్మరణచేయుడు.

అందరు—శ్రీకృష్ణపరమాత్మకు జే!

గౌ—భక్తులారా! నా శోకమునకికలదు. చిత్తగించవలయును. మా

విష్ణుప్రియ "రాధానురాగము" అనునాటకము రచించినది. అది మనమందరము చేరి ఆడవలయును.

ని—అమ్మా! ఆగ్రంథమేదీ? నిత్యమును పారాయణచేసికొందును. పూజాగృహంబుననుంచి పూజచేసుకొందును.

గౌ—ఆడినవెనక సర్వేయిప్పించెదను. పాత్రలెవరో మీకు తెలియునా?

శ్రీ—తెలియదు. ఎందరున్నారు? ఎవరెవరేదిధరించెదరు?

గౌ—నిత్యానందుడు నారదపాత్ర ధరింపవలయును. అతనికి నాటకములో బృందావన వనపాలకోద్యోగ మీయబడినది. మా విష్ణుప్రియ శ్రీకృష్ణపాత్ర ధరించగలదు. నేను రాధాకుమారినయ్యెదను. నాకు మీలోనొక్కరెవరైనను సహాయముగానుండి లలితానామధేయము పొందవలయును.

ని—నాలుగేపాత్రలు ?

వి—నాథా! నేను కృష్ణపాత్రధరించుచో, దాంపత్య మనుకూలము గానుండునా ?

గౌ—అనుకూలమున కేమి - రాధవరించినది బాలగోపాలకృష్ణునని మరచితివి కాబోలు!—భక్తులారా! రంగస్థలము సిద్ధము చేయింపుడు. నిత్యానందా—తగుప్రయత్నములోనుండుము. శ్రీవాసా—భక్తుల నందఱను నాటకముచూచుటకై తీసుకొనిరమ్ము—మాదంపతుల మీలో వేషధారణముచేసికొందుము—పొండు.

(తెరపడును.)

రంగము—10.

[శంకరశాస్త్రి నిద్రపోవుచుండును—నీలకంఠశాస్త్రి ప్రవేశించి లేపుచు]

నీల—నాటకం—నాటకం—శాస్త్రులుగారూ—

శం—(లేచి) పోనిస్తూ—నాటకమా! వెధవనాటకాలు—

నీల—అదే—అలాఅంటున్నారు. వైరాగ్యం కలిగిందా యేమిటి? ఈమధ్య—నాటకాలంటే మంచివన్నారు. అందులోనే కళ ఉందన్నారు. ఆవ్వేదేశాన్ని బాగుచేస్తాయన్నారు. ఇంతలో ఇదేమిటి?

శం—అన్ని నాటకాలు బాగుచేస్తాయన్నానూ? మొన్నమనం చూశాంగదూటూ పేరేమో "భక్తశిఖామణి"— మొదట నుండి చివరదాకా బాగింతట్లే— ఆటలు— పాటలు— చిందులు—చీట్లపేకలు—చివరకు వాడికి భక్తికుదిరిందట చూచే వాళ్ళమనస్సులు పాడయిపోతున్నాయా? బాగుపడు తున్నాయా?

నీల—నాటకం అంటే ఎలాఉండాలని మీయుద్దేశ్యం—

శం—ఎలాగా; మొదటినుండి చివరదాకా భక్తిరసంలో, ఆడేవాడు చూచేవాడూ మునిగిపోతూఉండాలి. గారెల్లోకి చింతకాయ పచ్చడిలాగున మధ్య మధ్య భక్తితోకూడిన హాస్యం, శృంగారం ఉండాలి. అవ్వినాటకాలంటేను. అటువంటి నాటకం చూస్తే ఇహంపరంకూడాను.

నీల—అన్నీ అటువంటివే ఉంటాయా!

శం—ఉండకపోతే మానిలే—నీవు వెళ్ళిచూడు—నన్నెందుకు వేపు కుతింటావు.

నీల—నటులిలా ఉండాలని మీఅభిప్రాయం ?

శం—శాస్త్రిచర్చకు సమయంటోయియిది—ఒడ్డు,పొడుగు,లావు—చక్కగాకుదిరి—బొద్దుగాఉండి—దుర్గుణాలేమి లేకుండా—తనబళ్లుతను కాపాడుకొంటూ—తన్నుచూచి ఒకళ్లు నేర్చుకోనేట్టుండాలి—ఇంకోసంగతి—సమయంకాబట్టి చెప్పుతున్నా ఇవతల రాముడివేషం వేస్తాడాయె—ప్రక్కకెళ్ళి, బీడీ—సిగరెట్లు, కల్లు, సారాయి, బూతులు—బండాలు వెధవచేష్టలన్ని చేస్తాడాయెను—వేసేవాడికేం నీతి, చూశేవాడికేం నీతి—రాశేవాడు కూడా అలాగేయేడుస్తున్నాడంటే—ఇంకేం కళ, ఇంకేందేశం బాగుపడుతుంది ?—

నీల—అందరు అలాఉంటారా ?

శం—ఉన్నవాళ్లమాట్లేనోయి—నూటికి తొంబయిమంది యింతేనోయి—అయితే ఫ్రీ టిక్కెట్టేనా ?

నీల—డబ్బు ఖర్చుక్కర లేకపోతే ఎలాంటినాటకం ఐనాచూస్తారూ—

శం—ఎబ్బే,మనకోసంకాదోయి,మనబోటివాళ్లు ఎదురుకుండా కూచుంటే వాళ్లకి ఉత్సాహంగా ఉంటుంది ఆడడానికి. అయినా ఊళ్లో శాస్త్రం చదువుకొన్న పండితుణ్ణి. నన్ను గౌరవిస్తే వాళ్లకెంత శ్రేయస్సు.

నీల—వాళ్లు అన్నిఖర్చులు పెట్టుకొనివచ్చి, మీకేకాదు. మీఆవిడకి మీపిల్లలకి మీబావమరదికి కూడా ఫ్రీటిక్కెట్లిస్తే యింకా గౌరవం. మీది మరి పండితకుటుంబమేకాదు ? వాళ్లు హార్మనీ పెట్టో సవరాలో తాకట్టుపెట్టుకుపోతారు.

శం—ఇప్పు డాగొడవంతా నాకెందుకోయి—వస్తానన్నవాడేమో రాడు. కాకితంలో రాసిన వేళకి పిల్లు తెరెత్తరు. ఈబాధలన్ని పడిపడి ఆగొడవ మానేశాను. ఫ్రీటిక్కెట్టిచ్చినా రాను. నానిద్ర పోయినందుకు వీడేమన్నాతిరిగి యిస్తాట్టోయి.

నీల—ఇవ్వాళ నాటకం ముఖ్యంగా మీరుచూడాలి- పేరు "రాధానురాగము"

శం—పేరు బాగానేయుంది. ఇది యెవరుచేశారు. ఎవరాడతారు? గొడవంతా చెప్పు.

నీల—మనంపితూరీ చేసినప్పటికీ, మనలను తనభక్తుల్లో చేర్చుకొన్నాడే, మహానుభావుడు, గౌరాంగదేవుడు, ఆయన రాధ ఐపోతారట. ఆయనభార్య కృష్ణుడట. మననిత్యానందుడు, నారదుడు మిమ్మందఱను చూచుటకు తీసుకొని రమ్మని ఆయనయే ఆజ్ఞాపించినారు.

శం—ఆ! ఆ! నిజంగా నీలకంఠం! ఆయన మనుష్యమాత్రుడు కాడు కృష్ణమూర్తి యిలాఐనాడు. ఏమిశాంతి. ఏమిప్రేమ. ఏమి భక్తి. యిటువంటి సంగతి మొదటచెపితే నాల్గుపరుగులా లేచిరాను. అందులో ఆయన వేష వేస్తే- అదివేషంగావుంటుందోయి. ఆయన అక్కడరంగస్థలంలోను, మనంకుర్చీలమీదను ఒళ్ళుమరచే పోవలసిందే.

నీల—శ్రీవాసుని యింట్లో అంతాఏర్పాటుచేసారు. అక్కడకుర్చీలు లేవు.

శం—ఆయన సన్నిధానంలో ఎక్కడైతేనేమోయి. మనఅదృష్టంవల్ల మనయూళ్లోయున్నాడుగాని, మనమధ్యవుండదగినవాడుటోయి. సుల్తానంతవాణ్ణి, ఉద్యోగస్తుల్ని, నలబైవేలుసిపాయిల్ని, ఊళ్లోవాళ్ళని, మననీ, శత్రువుల్ని, మిత్రుల్ని, పసిపిల్లబాలాది కృష్ణభక్తిలో ముంచేస్తున్నాడు. ఆలస్యంచేయకుండా పదవోయి, మించిపోతుంది. అంతాకనబడేచోట, వినబడేచోట, నన్నుకూర్చుండపెట్టుసుమా. పెద్దవాణ్ణి.

(నిష్క్రమింతురు.)

అంతర్నాటకము. "రాధానురాగము"

పాత్రలు.

రాధ—గౌరాంగుడు.

లలిత—ఒకభక్తుడు.

కృష్ణుడు—విష్ణుప్రియ.

నారదుడు & గోలోకాధిపతి—నిత్యానందుడు.

ప్రేక్షకులు—భక్తులు.

[బృందావనము—రాధ లలితతో ప్రవేశించును]

రా—చెలీ! ఏది? ఆజగన్మోహన మూర్తి యేది? ఆసౌందర్యరాశి యేది? ఆఆనందవనమూర్తి యేది? నావేణుగోపాలకృష్ణమూర్తి యేది? ఎక్కడ దాగెను? ఎందుదాగియున్నవాడో కదా- బృందావనమునన్న నాతనికి ప్రియంబగు తావులున్నవచట చెలీ!

ప్రే—ఒకరు—ఎంత దివ్యసుందరవిగ్రహము, ఆజగన్మోహిని!

లలిత—అమ్మా! ఆతడెచ్చటనున్నననదియే బృందావనము. ఆతనికప్రియస్థానములెందును లేవు.

రా—ఆతనిని ఒక్కనిముసము చూడకున్న బ్రతుకగలనా? చెలీ! లింగభేదములేని ఆమనోహరమూర్తి నాకన్నుల బడకున్న మనియుండగలనా?

లలిత—లింగభేదము లేకున్నచో నీకు ప్రయోజనమేమున్నది?

ప్రే—ఒకరు—లలిత చక్కని ప్రశ్న వేసినది. రాధ ప్రత్యుత్తరమెట్లుండునో?

రాధ—ఛీ! నేను శరీరసౌఖ్య మభిలషించిన దాననుగాను. ఆజగన్మోహన సౌందర్య విలాసములో నేనును ఒకకళనై యుండుటకై

ప్రియత్నించుచున్న దాన—ఓవృక్షములారా! మాగోపాల కృష్ణుని జాడమీరెఱుంగుదురా?

గీ. నల్లనగువాడు, నగుమోమునగ జెలంగు
వాడు; వాడని కమలపుష్పాల నేత్ర
ములు, గలట్టివాడు; మురళిపూనువాడు,
చల్లని కటాక్షమాలికల్ జల్లువాడు.

నారదుడు—(ప్రవేశించి) రాధా! నీకున్న సౌందర్యాంబునకు దోడు నూకృష్ణుని నల్లనివాడని అధిక్షేపించుచుంటివా? ఛీ వేమంత ఎరిగానుంటివేమి? నిన్ను బృందావనమునకు రమ్మని పిలిచెనా?-ఆయననున్నచోట నుండనీయవుకదా!

ప్రే—ఒకరు—ఈనారదుని కింత అల్లరిఎందులకో?

రాధ—మహాత్మా! ముందునానమస్కారము గైకొనుడు- ఆపురుషోత్తముడు, నల్లనివాడనుటలో నాఅభిప్రాయము వినుండు. లోకంబున నాయనను గొల్చువారల పాపంబులను నల్లదనంబు దానువహించి, భక్తులను పరిశుద్ధులు జేయునని-కాని రూఢమునన్లనివాడని నాఅభిప్రాయముకాదు.- ఆయనమనసెక్కడ నోచ్చుకొనునోయని పరితపించుచుందును.

నా—అవును. ఆయనయు, నీసంభాషణవచ్చునపుడు రాధవంటి శాంతవతి-భక్తురాలు, లేదని చెప్పుచుండును.

రా—నాయందట్టి అధిక్యత యేమియు లేదు. మహాలక్ష్మీసమానురాలగు రుక్మిణీపాదపంకజపరాగలేశమునకైనను నేను పోలనని యెఱుంగనా? ఆవేణుగానలోలునకందరునుసమానమే.

[తెరలో వేణుగానము]

రా—గీ. అదిగో! మురళీనినాద మల్లదె, మునీంద్ర!
దివిజ గంగాస్రవంతిలో ద్వేన తేట!

దానిఁగొల్చుటకై కాదె తాపసులు, త
పంబు, తలక్రిందొనర్తురు పనులు చేయు!

నా—ఒక్క, తాపసులు తపస్సు చేయుటయే కాదు.

గీ. కర్మయోగులు దీనికై కాదె కర్మ
లీశ్వరార్పణంబుగ జేతు రిచ్ఛ వదలి
దీనికై కాదె యోగు లింద్రియములెల్ల
పట్టిపట్టార్ప యత్నింతురు పవలు రేయి!

రా—అదిగో ఆమహాత్ముని వనమాలికా గంధము-ఏమరుగా బోయి తీసుకొనివచ్చెదము-మహర్షి మీరునురండు.

నార—మీకును మాకును రహస్యములు, సంబంధబాంధవ్యములు, లోకములో లేని గొడవలనేకముండును. నేను వచ్చినచో బాగుండునా?

రా—అయ్యా! మాకేరహస్యములును లేవు. ఆయన మహారాజు, దివ్యలాసపురుషుడు. ఆయన దాసిని నేను. మాసంబంధమింతవరకే. లోకులు కాకులు గదా. అనేక విధములుగా జెప్పుకొందురు. (కృష్ణుండు ప్రవేశించి)

కృ—వనపాలకా! ఇదేమి? స్త్రీలువారియిష్టానుసారముగా బృందావనంబున చరించుచున్నారు?

గీ. ఈకళిందజాజలముల నింతగ్రోలి
వచ్చెదను గాక-ఈలోన, మచ్చెకంటు
లేల యిటు చరింతురో? ఏవరి ఆజ్ఞ
వలన స్వేచ్ఛమై విహరింత్రో తెలిసికొనుము!

(నిష్క్రమించును.)

సే—చిత్తము. కాంతలారా! మీ రెవరి ఆజ్ఞపై ఈబృందావనంబున చరింపుచుంటిరి?

లలిత—నీ వెవరియాజ్ఞపై చరింపుచుంటివి ?

రాధ—లలితా ! అట్లనరాదు. తప్పుసుమా ! అయ్యా, మా చెలిమా టలు లెక్క సేయకుము. నారదా ! ఇదేమిట్లు ప్రశ్నించితివి ?

నా—నే నిప్పుడు నారదుడనుకాను. ఈవనపాలకుడను.

[కృష్ణుడు మరల ప్రవేశించును.]

కృ—వనపాలకా ! కనుగొంటివా ?

నా—వారు తగినసమాధానము లిచ్చుటలేదు సరిగదా. నీవెవరి ఆజ్ఞ చేవచ్చితివని పెన్నడిగిరి. మిమ్ము గూడనట్లె అనగగలరేమో యని నాసందేహము.

కృ—రాధా ! ఏమని ప్రత్యుత్తర మిచ్చితివి ?

రా—నాథా ! నాథా ! యిటు కూరుచుండుము. మీపాదములు పట్టె దను. శిరీషకుసుమసన్నిభంబులగు మీపాదారవిందములు, చూడుము, రక్తము చిమ్ముచున్నవి. ఈకటికరాళ్లపై తిరుగుటచే మొగము చెమ్మటలు చిమ్ముచున్నది. ఒక్కింత సేదదీరుదువు. అనుజ్ఞ నిచ్చెదరా ?

కృ—అతనికి ప్రత్యుత్తర మిచ్చినవెనుక—

రాధ—ఏమున్నది తప్పుచేసితిని. క్షమించుము. ఈపూలహారమును ధరింతురా ?

నా—రాధా ! ఈపూవు లెక్కడివి ?

లలిత—బృందావనములోనివి. యమునానదీతీరమందలివి.

నా—ఆమాత్రము తెలియకపోలేదు. ఎవరి యుత్తరువుపై గోసితిరని నాఅభిప్రాయము.

లలిత—కృష్ణుడు మావాడైయుండ మాకొకరియుత్తరువు కావల యునా ?

రాధ—అట్లనకుము, తప్పుసుమా !—లలితా నీవుపొమ్ము !

లలిత—(నిష్క్రమించును.)

నా—ఈబృందావనమున ప్రవేశించువారు కన్నీయవలయునని తెలియదా ?

రాధ—తెలియదు. ఏమియన్నియవలయును? ఎవరి కీయవలయును ?

నా—బృందావనాధీశ్వరునకు- నీదగ్గిర భక్తిగలదా ?

రాధ—లేదు.

నా—శాంతిముకలదా ?

రాధ—లేదు.

నా—ప్రేమకలదా ?

రాధ—లేదు.

నా—జ్ఞానముకలదా ?

రాధ—లేదు.

నా—ఏమియు లేదనుచున్నావే ! ఏ ధైర్యమున నిందు ప్రవేశించితివి? కృష్ణా ! రమ్ము-పోవుదము. (కృష్ణుడు పోపోవ—)

రాధ—(అశ్రుమునిల్చి)

శూలిని—దేశాది.

ప—ప్రాణనాథ బిరానబ్రోవవే !

అ—వేణుగానముచే పదియారువేల గోపికలపాలించియేలు !

చ. వెన్నమీగడల వేడ్క- మీరగను
తిన్న పిన్నవాండ్రకెపుడు నించి
తిన్నగ వెలయు దివ్యరూప మా
చిన్నకృష్ణ ! దయచేసి త్యాగరాజ!—ప్రాణనాథ !!

సీ. ఇటు, యిటు, గోపాలకృష్ణ! మాయింటికి
తోవ, మఱచితివో ? రావదేల ?

మోహవార్నిధి మున్గిపోయెడివాడవు
నేనన్నఁ- బోయెదు నేడిదేల ?
అపరాధ నేనేను ? అట్టిదున్నజైన
క్షమియింపరాదె ? యుత్తమగుణాఢ్య !
క్షమియింపవేని, శిక్షలు సేయగారాదె ?
ఇటు తటస్థుడవయ్యెదే ? మహాత్మ !
గీ. ఎవ్వరున్నారు నన్ను రక్షించువారు ?
ఈవు కృపజూపకున్నచో నీలతాంగు
లందు జుల్కనగాదె, బాలార్క తేజ !
నిన్నుఁ బోనీయ నష్టంబునిల్తుఁ గృష్ణ !!

నా—ఏమాసాహసము ? మరల సడుగుచున్నాను. నీదగ్గర నేమియు లేదా ?

రా—నేకేమి ? శరీరమానప్రాణములును- ఒక అసాధారణపుష్పమును కలవు.

నా—ఓహో ! బృందావనములో పుష్పములుకోసిన అపరాధమే చాలక- ఆపుష్పములే సుంకముక్రింద నిచ్చెదననుచున్నావా ? ఎంత మాయలాడివి.

రా—నేను మాయలాడినిగాను, అమాయకురాలను, మీాప్రభువు నన్నెఱుంగును. మీాపుష్పములు నాకక్కఱలేదు. అవి వాడి పోవును.

కృ—వనపాలకా ! ఆవాడని పుష్పమేదో కనుంగొనుము.

రా—మనోనాథా ! మీా రెఱుంగని పుష్పమేమున్నది—? వాడనిది, రంగుచెడనిది, విలాసము తగ్గనిది, హెచ్చుతగ్గులు లేనిది, మెత్తనిది, హృదయకమలము- ఇదిగో గైకొనుడు—(ఒడిలో వ్రాలును.)

కృ—వనపాలకా! చూచితివా! రాధానురాగము!

గీ. అన్యథా, శరణం నాస్తియని యెవండు
హృదయకమలమ్ము నాకు నర్పించుచుండు,
అట్టివారిని కౌగిలియందు జేర్చి
నేన పోషించువాడ, గాఢానురక్తి!

రాధా! నీ అభీష్టమేదియో తెలుపుము?

రాధ—నాకేమియు తెలియదు. నన్ను ధోగలిలో త్రోసినను, ఊర్ధ్వగతి కంపినను, నీదేభారము. నీదివ్యమంగళ విగ్రహమునుమాత్రము నాహృదయక్షేత్రమున పాదుకొల్పుము. ఎప్పటికైనను జన్మకలిగిన యెడల బృందావనమందే పుట్టింపుము. యమునానదీ తోయములనేగ్రోలనిమ్ము. ఇచ్చట ఫలహారములనుభుజించనిమ్ము. ఇచ్చటనే చరింపనిమ్ము. ఇచ్చటనే తనుత్యాగము సేయనిమ్ము.

కృ—నాధా! నాధా! ఇది నాటకముగదా! నిక్కముగా మీకు స్త్రీత్వము వచ్చినదే?

రా—అదిగో నీవును నిక్కపుకృష్ణుడవే! నీకు పురుషత్వము వచ్చినదే?

కృ—ఇదంతయు మీలీలకాబోలు!!! ఎట్లున్నను మిమ్ములనుమాత్రము విడువను, విడువను, నా సర్వస్వము మీకర్పింతును!!! ఏదీ ఒక్కముద్దొసగుడు. (ఒడిలోవ్రాలును.)

రా—గీ. ఇద్ది శృంగార రసములోనిడినముద్దొ?
ప్రేమరసమును మూర్తీభవించు ముద్దొ?
భక్తిరసమున నాకిచ్చువలపు ముద్దొ?
మురిపెములముద్ద! యిదియె నకు దొరయుమున్నె.

(తెరపడును.)

నాటకరంగబహిర్భాగము.

నిత్యానందుఁడు—(ప్రవేశించి) ఔరా! గౌరాంగుని మహిమ యింతింత యని చెప్పనలవికాదుగదా! నిన్నటిరాధాకృష్ణుల చివరసంభాషణ మాలకింప, వేషధారణముపోయి, యదార్థత్వమే గోచరించి నట్లున్నది. అది సామాన్యుల కనువగునా? వీరిరువురును లక్ష్మీనారాయణాంశజులనియే తోఁచుచున్నది. కాకున్న మరణించిన శ్రీవాసుని కుమారుఁడు బ్రతుకు నెట్లు? ఒకటి యననేల?

సీ. క్రూరులౌ బ్రాహ్మణోత్తములన్ నాఁడు
పరమసాధులుగ, నెవ్వఁడొనర్చె?
వైష్ణవమతము నెవ్వఁడిచ్చెఁ దురాచ
చారులకెల్ల యుద్ధంబునందు?
ఆలింగనంబున, నట్టి, సుల్తానున
కమృతంబొసంగె నేయనఘమూర్తి?
వేషధారణము గావించె నెవ్వఁడు? య
దార్థమ్మ! రూపకానంతరమున?
గీ. అట్టి గౌరాంగమూర్తిఁ జేపట్టినాఁడ?
పూర్వమేనొనర్చినయట్టిపుణ్యమేమొ?
ఎరుగని, యమాయకునివోలె మెసగుచుండు
ఈమహాత్ముని లీల లింకెన్నఁగలమా?

కాని నావేషముమాత్రము మారలేదు కారణమేమైయుండునో? నేనును మారినచో నారహస్యము బయల్పడునని కాఁబోలు!!! హా గౌరాంగప్రభూ! తమ రెట్లు కృష్ణునెడబాసి యుండజాలరో నేనును నట్లే తమ్మెడబాసి యుండజాలను నన్ను నిరంతరమును తమసన్నిధానమున నే యుండనిండు. నాకంతకన్న నేమియు నక్కరలేదు.

గీ. ధనము, ధాన్యమ్మును, యశస్సు, తనువుప్రాణ
బంధనములు; అశాశ్వతములు; భక్తిమాత్ర
మాత్మసంబంధ, మాతమాత్మకాత్మవిద !
అట్టినిను వీడజాల ? గౌరాంగదేవ !!!

(నిష్క్రమించును.)

రంగము—12.

గౌరాంగునియిల్లు.

[చావడిలో గౌరాంగుడు పచారుచేయుచు,]

(స్వ) నన్నుం గొందరు పిచ్చివాడనని తలంచుచున్నారు. కాని లోకమునం దందఱకును ఏదో ఒకపిచ్చి యుండనేయున్నది. కొందఱకు ధనధాన్యములపైనను, కొందఱకు ఆలుబిడ్డలపైనను, కొందఱకు పేరుకీర్తులపైనను, కొందఱ కుద్యోగములపైనను, కొందఱకు రామునిపైనను, కొందఱకు మహమ్మదుపైనను, కొందఱకు యేసుపైనను, ఎట్లు పిచ్చికలదో, అట్లే నాకును శ్రీగోపాలబాలునిపై పిచ్చిపట్టినది. మాఅమ్మగారగు శచీదేవి ఎందఱవైద్యులకొఱకో కబురంపించుచు, నాపిచ్చి కుదుర్చుటకై పరితపించుచున్నది. నాపిచ్చి నాజగద్బాంధవుడే కుదుర్పవలయునుగాని, వీరివలన కాదుగదా- బృందావనంబున కాలుపెట్టినగాని నాకీపిచ్చి కుదురదేమో? కాని నాజననిగాని, నాధర్మపత్నిగాని, నన్ను బృందావనంబునకు బోవనిచ్చెదరా? ఇందులకు ప్రథమమున తల్లిగారి అనుజ్ఞ తీసుకొనవలయును.

శచీ—(ప్రవేశించి) నాయనా! నాయనుజ్ఞ ఎందులకురా? ఎక్కడకు పోవుటకు? ఇదివరకు వలదని చెప్పగా, వినక గయకేగి వచ్చితివి. గయనుండి వచ్చినదిమొదలు మాలోకములో లేవు.

నీఘోరచింతనీది- మాఘోరచింతమాది. ఏదో గొణుగుకొనుచుందువు. నిద్రలేదు- ఆహారములేదు. నాకేమియు దోచకున్నదిరా!

గౌ—అమ్మా! ఎందులకట్లు దురపిల్లుచున్నావు? వాస్తవము చెప్పెద నాలకింపుము. ఈప్రజల పాపసంహారమునకై నేగొణుగుకొను చుందును. వారినుద్ధరించుటకై మార్గము వెదకుచుందును. వారికష్టదశకై కన్నీళ్ళు విడుచుచుందును. వీరిబాధలుమాన్పు మందు బృందావనమున కలదు. దానిని దెచ్చుటకై నీయనుజ్ఞ పుచ్చుకొననలయును.

శచీ—అనగా నన్నువిడనాడి బృందావన ప్రయాణమునకు స్థిరపరచు కొంటివా?

గౌ—నీ అనుజ్ఞలేనిదే స్థిరపరచుట యెక్కడిది?

శచి—నాయనుజ్ఞయా? పుచ్చుకొనుటా? ఎంతధైర్యముగా మాటాడు చుంటివి? మీఅన్న విశ్వరూపుడు నాకంటిలో కారముచల్లి సన్యాసియైపోయె- ఇప్పుడు నాముప్పు గడపుటకు నీవొక్కడవున్నావు? నేనో? పెద్దదానను- ముదుసలిని. ఓపికలేని స్థితిలోనున్నాను. ఇట్టి నన్నువిడిచి బృందావనంబున కేగెదవా? మరల వచ్చుటకా? అన్నమార్గము ననుసరించుటకా? నన్ను గంగపాలుచేయకుము. తల్లికన్న దైవమెవ్వరురాతండ్రీ! పోనీ! ఒకవేళ నన్ను విడనాడతలచినను, నీభార్య విష్ణుప్రియ నెట్లు విడిచిపోయెదవురా? నిన్నగాక మొన్న కాపురమునకువచ్చిన పిల్ల- నీయెడల భక్తిశ్రద్ధలతో మెలంగుసాధ్వి- అనురాగవతి- రాగవతి- ప్రియ- విష్ణుప్రియ- ప్రేమలత- హేమలత- ఎండ కన్నెఱుగని యిల్లాలు- నిన్నేదైవముగా నమ్మికొలుచులతాంగి, దాని నేమిచేసిపోయెదవురా నాయనా?

గౌ—అమ్మా! అవసరమగునెడల దానిదగ్గరకూడ నిలువనైకొనియే పోవుదును.

శచి—ఆ! ఆ! ఎంత సాహసకార్యము. మమ్మింట్లొరను కట్టెటముంచి పోయెదవా? మేమందుల కంగీకరింతుమా? చేతులారపెంచి, మనసార ప్రేమించి, నిన్నుడవులపాలు చేయుదుమా! నాయనా! ఒక్క మగకుఱ్ఱవానినిగని అనంతరము పోవుదువుగాని లే! ఇక్కాను మానుము- నామాటవినుము.

గౌ—అమ్మా! నీవనిన్లోక వేళ నేను సన్యాసినైనను, నీవానాదింక తలసినదేగాని దుఃఖింపనిలేదు, ఏమందువా?

గీ. సజ్జనులనుద్ధరింప, నే జనుటలేదు
పాపుల యసుంబులను, తలమోపికొనుచు
కృష్ణనామామృతంబు వారికినొసంగి
భువనమునశాంతి గల్పింపబోదునమ్మ.

గీ. లోకమునకు శచీవరాకోహ, ఇరువ
దేండ్ల ముద్దులబిడ్డ నర్పించెననుచు,
నీవొనర్చుస్వార్థత్యాగనియతి, నెల్ల
వారు వేనోళ్ళనిందందుఁ బలుకుచుందు్రి!

గీ. వయసువచ్చిన, ఒకకుర్రివానివిఁవన
లేనిదానవు- శతు్రిసంతానమోల్లు
విడచి, సంసారబంధంబు విడుతువమ్మ?
దివ్యపదముల నొ్ల్లసాధింతువమ్మ.

శచి—నాయనా! నీవనినవాక్యములు యదార్థమే కావచ్చును. కాని, సన్యాసాశ్రిమమునగల కష్టములు నీవెఱుంగవు. ఐనను అందు ప్రివేశించి- ఇంద్రియనిగ్రిహము లేదేని ఉభయభ్రిష్టుండ నగుదువే! కాయక్లేశములకు లోనుగావలసియుందునే?

గౌ—కాయక్లేశము లేమున్నదమ్మా!

శచి—ఏమున్నావా? నాయనా! నేను దగ్గరచేరి తినుతినుమనినను తినవే? ఇంటింట భిక్షమెత్తుకొనగలవురా? శిరీష కుసుమ సన్నిభంబులగు నీలేత పాదములు, కఠినశిలామయంబులగు నరణ్యంబుల నెట్లుద్రొక్కగలవు? సుకుమారమగు వస్త్రంబులు పరిత్యజించి కావిగుడ్డల నెట్లుకట్టగలవు? కస్తూరికాదిలేపనములు విడనాడి విభూతినెట్లు దాల్పగలవురా తండ్రీ! వీనికన్నిటికేమి? గోపాలకృష్ణునివలె నుండవలయునని, నిన్నతిశృంగారముగా, గారాబముగా, ముద్దుగా బెంచుకొనుచు నాచేతి నూనెలతో వర్ధిల్లిన ఈశిరోజముల నెట్లుతీయింపగలవు. నిన్ను విడువజాలనురా—నాయనా?

గౌ—అమ్మా! ఈమాత్రమునకేనా?

గీ. ముష్టినెత్తంగ నింటింటబోవనమ్మ,
విష్ణునామామృతము, పంచిపెట్టబోదు;
లోకవారంబు కష్టముల్ తొలగద్రోయ
నేనుకష్టముల్ బడుదునమ్మా! నిజంబు

గీ. కావిగుడ్డలదాల్తు లోకమునిమిత్త;
మీరుకూడ కష్టమ్ము భరింప వలయు
లోకమునిమిత్తమే; ప్రజల్ పొందుచున్న
బాధలహరింపఁ దలపోయవలవదమ్మ!

శచీ—నాయనా! నీవెంత బోధించినను తృప్తికలుగకున్నదిరా! ఇంకను నీయందెన్నెని కోరికలు పెట్టుకొంటినిరా! మనుమల నెత్తికొన నోచలేదా నేను, నీబిడ్డల లాలబసుటకు నోచనైతినా నేను, నీబిడ్డలు నీపైనెక్కి త్రొక్కుచుండ చూచుటకు నోచనైతినా నేను? అంతభాగ్యమునాకు లేకపోయినదటరా! ఇఁకను విష్ణుప్రియ—విష్ణుప్రియ—యున్నదిసుమా!

సీ. పూలపాన్పులను, సొంపుగఁ బ్రియ కూర్చినం
గాని నిద్రింపవుగద కుమార !
మడతలన్ విప్పి, నీమధురవాణి, దుకూల
ముల మర్పకయ, దాల్పవుర కుమార !
పక్వాన్నము లమర్చి నచ్చినన్, సరస, నీ
కాంతి లేక తినవుగదె కుమార !
భజనలోఁ బ్రియకాంత వచ్చి కీర్తనపాడ
కయు, ముద మొందవు గద కుమార !
గీ. కష్టసుఖములలోన నొక్కటిగ మెలగు
నట్టి నీధర్మపత్ని శంపాలతాంగి
అమలగుణశాలి, విష్ణుప్రియా వధూటి
నిట్టియెడబాసి యేగెదవే ? కుమార !

అవసరమైనయెడల నాపె దగ్గరకూడ సన్యాసపుచ్చుకొనెదనంటివే ? విష్ణుప్రియ అనుజ్ఞనిచ్చునా ? నిన్నాపె విడనాడునా ? నేను మొండితనమున హించినను అతిమాత్రము సరళహృదయ- దానిదగ్గర నీగొడవ దేకుము. విన్నమాత్రముచేతనే మనలోకములో నుండదు. నేను గాని, అదిగాని, మనస్ఫూర్తిగా నిన్నరణ్యముల పాలు చేయుటకిల్ల కాని, నాయనా గృహస్థాశ్రమముకన్న సన్యాసాశ్రమముననేమో ఆధిక్యతగలదను భ్రమగలదా ?

గౌ—కాదు. ఆశ్రమంబులలో గృహస్థాశ్రమం బధికమని నేనెఱుంగకపోలేదు. ప్రస్తుతపరిస్థితులలో ఆశ్రమస్వీకారము చేయక తప్పదు. ఎందులకన, ఇప్పుడు మతము, ప్రకాశానందసరస్వతి, వాసుదేవసార్వభౌముడు మొదలగు యతీంద్రులచేతులలో నున్నది. వా రద్వైతసారము గ్రహింపజాలక, పాండిత్యమదోన్మత్తులై స్వేచ్ఛగా విహరింపుచున్నారు. వారు చెప్పినట్లు

మహారాజులు, రాజులు చెప్పినట్లు ప్రజలు నడచుకొనుచున్నారు. గృహస్థు వారితోడికొన, వారుమాట్లాడరు. యతినై నేనేగి, వారితో శాంతిముగా డకొని, భక్తిరసము వారిచేదాగ్రిగించవలయును. అప్పుడుగాని, ప్రభువులును, ప్రజలును కృష్ణభక్తిలో దాండవమాడరు. అందులకై గాక, గృహత్యాగము చేయుదునా? అక్కడనున్న దైవమిచ్చుట లేడా!

శ—నాయనా. ఎప్పటికప్పు డేదో సమాధానము చెప్పుచుండువురా, ఆ! ఆ! అదేమి? నీయందు విలక్షణమూర్తి గోచరింపుచున్నది. నీవే కృష్ణుడవా? కృష్ణుడవేనీవా? అలావణ్యమేమి? ఆతేజస్సేమి? లోకము నుద్ధరించెదవా? నేనేల వద్దనవలయు? ఏమి? ఒడలు నావశముకాకున్నది?

గౌ—అమ్మా! అదృష్టవతివి స్వార్థత్యాగివి. నేను శ్రీకృష్ణునాజ్ఞచే పోవుచుంటిని. కృష్ణుడే నీరూపముగా నాజ్ఞనిచ్చె.

గీ. ఎన్నడేనియు, ననుగాంచ నిచ్చగింతు
వేని, ఎచ్చటనున్న నే నెటులో దక్షు
ణంబవాలుదు నీచరణంబులందు
సమధికానందభక్తి నిశ్చలతనమ్మ!

ఇదిగో సాష్టాంగ నమస్కారము.

(తెరపడును.)

రంగము—13.

పడకటిల్లు.

[గౌరాంగుడు నిద్రించుచుండును.]

విష్ణుప్రియ—(ప్రవేశించి) అశనిఘాతమువలె నున్న ఈవదంతి వాస్తవమగునోకాదో, నాప్రియు నడిగి తెలిసికొనినగాని తెలియదు. ఆమహాత్ముఁడసత్యమాడువాఁడుకాఁడు. (దగ్గర చేరి) నాప్రియుని ముఖారవిందమును సమగ్రముగా వీక్షించు సౌఖ్య మిప్పు డనుభవించెదగాక. (ముద్దుపెట్టుకొని) ఒక్కింతసేపు పాదసేవ యొనర్చెదను. (చేయుచు) నా కెంతసంతోషము కలిగినను, ఎంత సేవచేయుచున్నను, ఆవార్త నాహృదయమును భేదించుచునే యున్నది. కాని నేను నమ్మజాలను. ఏలన, నానాథుఁడు కరుణాబ్ధి, ప్రేమమయమూర్తి, యూనవనధనాఢ్యుఁడు, రూపసి, అట్టిమహానుభావుఁడు కఠినత్వముదాల్చి, ప్రేమలతాచ్ఛేదన మొనర్చి, నన్ను, తల్లిగారిని విడనాడిపోవునా ? మమ్ము గంగలోఁ ద్రోయునా? నట్టేటిలోముంచునా? నాకాంతుఁ డట్లె న్నఁడును సేయఁడు. అచేతనప్రపంచమే నానాథునకు ప్రియతరమే, అట్టియెడ, చేతన ప్రపంచములో చేరిన మాపై నేల కరుణారసధారల గ్రుమ్మరింపఁడు ? పేదకు పెన్నిధి లభించిన చందంబున నీమహాత్ముని పాదద్వయి నాచే జిక్కినది. (ముద్దాడి) అయినను,

గీ, శోకమోహాది శత్రువుల్ లోకమెల్ల
గాల్చుచుండఁగ, దండెత్తి, కదనసీమ
వారిఁజల్లార్పఁగాబోకఁ బడుకటింట
కాముకుండయి నాథుఁ డెక్కించినుండుఁ ?

ఒకవేళ అట్లే సంభవించిన నేను జీవించి యుండఁగలనా? (ముఖము ముద్దిడును.)

గౌ—(లేచి) ప్రియా! ఏదీ ఒకముద్దు. (ముద్దిడును)

వి—(స్వ) ఇట్టిప్రేమస్వరూపి నన్ను విడనాడునా? (ప్ర) నాధా! ఇన్నాళ్లవలె, నా ప్రణయధనమే కోరరే? ఇట్టియెడబాటులకు నేను సహింపగలనా?

గౌ—ప్రియా! ఎడబాటులకేమి? వెన్నెల చీకటులవలె వచ్చుచు బోవుచుండును.

గీ. ఎంత దూరమ్మునందున్న నేమి? మనసు
లే ప్రధానమ్ము లాచందురుని చట, కలువ
యెచట, ఒకరినొక్కరు కౌగిలించుకొనరె?
కలతవహియింతు వేటికో కలువకంటి!

వి—మీయుద్దేశ్యము ఏదో యెడబాటు కలుగుననియా! ఆయెడబాటు భూమ్యాకాశములకున్నంత దూరమనియా! ఎట్టివిపరీతవాక్యములు, ఎట్టిగూఢాలోచనములు, ఎట్టిప్రేమలు, నన్ను, మీ ప్రియురాలిని, మీ ప్రేమాస్పదను, మీనిధిని, మీఅర్థాంగలక్ష్మిని వివాహము కాకమునుపునుండియు మిమ్మే భర్తగా గోరి, వివాహ మగువఱకు తపించినదానిని, పోనిండు నామాటకేమి? లోకములోనిదానను. మీతల్లిని, వృద్ధురాలిని, ఏకపుత్రవతిని, మీచేతులలో మన్నగుటకై తపస్సు చేయుచున్నదానిని, విడనాడి పోవుదురా? ఇది మీకు న్యాయమా? ధర్మమా?

గౌ—నేనట్లని చెప్పియుంటినా? ఎందుల కంతపరితాపము? ఎందులకంత కంఠశోష? ఎందుల కింత దుఃఖము? నిన్నుగాని, అమ్మగారిని గాని ఎడబాసి నేనుండగలనా? నాకు మీ రేలోకము? లోకమే మీరుగారా?

వి—అదిగో అదిగో! మరల సందిగ్ధభాష నుపయోగించి నన్ను బాధింపుచున్నారు. నాతో సస్కృతమాడవలదు. నిజమే చెప్పుడు. మీ మ్మాటకెన్నడైన జవదాటితినా? మీ ప్రేమ కెన్నడైన దూరమైతినా? నన్ను మాయమాటలచే కప్పిపుచ్చవలదు. మనసులోనిమాట నా చెవిలో వేయుడు. ప్రాణకాంతా! ఇట్లంటి పని కోపము వలదు.

గా—అట్లయిన నిన్ను కొన్నిప్రశ్నలడిగెదను. చదువుకున్నదానవు భర్తృభిమానమ్ము విడిచి సముత్తరంబు లిచ్చెదవా?

వి—అట్లే యిచ్చెదను. అడుగుడు. ఏమియు దాచక నడుగుడు.

గా—లోకమెట్లున్నది?

వి—సుఖదుఃఖమయముగా నున్నది.

గా—ఎందుచేత?

వి—1 అరిషడ్వర్గము వారిని బాధించుటచేత? 2 భక్తిశూన్యతచేత.

గా—ఆబాధ లెట్లు పోవును?

వి—సత్సంగత్వముచేతను మహాత్ముల ఉపదేశములచేతను.

గా—వారిబాధలు మీబాధలుగావా?

వి—అవును.

గా—వారేడ్చుచుండగా మీకు సంతోషము కలుగునా? వారుదుఃఖబాష్పములు గార్చ మీరానందబాష్పములు గార్చనగునా?

వి—కూడదు.

గా—ఇప్పుడు మన యింటికెవ్వరయినను సన్యాసివచ్చి, విష్ణుభక్తి బోధింపుచున్నచో మన మానందింతుమా లేదా?

వి—నిస్సందేహముగా.

గా—అట్లే యితరులును గోరుదురా?

వి—కోరుదురు.

గౌ—అట్లయెడ నేను, నేనుకాదు మహాలోకసముద్ధుడు ప్రజలనిమిత్తమై ఎవరైననుపోయి, వారిని మంచిమార్గమునకు త్రిప్పవలదా?

వి—త్రిప్పవలయును. నాకును కాషాయవస్త్రము కట్టించి మీవెంట శిష్యురాలినిగా దోడ్కొని పొండు.

గౌ—లోకము విశ్వసింతురా? గంజాయితాగుసన్యాసిని, స్త్రీశిష్యురాండ్రుగలసన్యాసిని లోకము విశ్వసింతురా? అట్టివానిబోధ లెవరైన నమ్ముదురా? దొంగసన్యాసమని తలంపరా?

వి—అట్లైన నన్నేమి చేయతలంచితిరి. ఎందులో దిగుమని అజ్ఞనిచ్చితిరి. జీవయాత్ర నెట్లుసాగించుకొందును. ఎవ్వరి నాశ్రయింపుమందురు? నాకు వియోగము తప్పదా?

గౌ—వియోగ మెక్కడిది? నీవు మనస్పూర్తిగా నాజ్ఞనీయనిచో నేను పోవుదునా? నిన్నొప్పించని సన్యాసము నాకు ముప్పుకాదా?

వి—నన్నొప్పించియే పోవుదురా? నేనొప్పుకొందునా?

గౌ—అమ్మగా రీవరకే అనుజ్ఞనిచ్చిరి. నీదే తడవు,

వి—నేను నమ్మను, "ఆమె ఒప్పుకొనుటకల్ల," మీమాటలకు మీవాక్యోపవాక్యములకు భ్రమపడి ఊ యనినదేమో? ఆమె కన్నియుతీరినవి. నాకో అన్నియు ముందున్నవి.

గౌ—లోకులపాపంబులు మీ యిరువురికన్నీళ్లచే కడుగుట కొప్పుకొనరా? నాసన్నిధానముచే మీరెట్లు సంతసింపుచుండిరో లోకు లట్లే సంతసింపవలదా? వారు తరింపవలదా? నాజీవితకాలమంతయు మీయిరువురిసన్నిధానమున గడుపవలసినదేనా? చక్కగా నాలోచించుకొనుము. లోకమునిమిత్తమై విష్ణుప్రియ భర్త కనుజ్ఞనిచ్చి స్వార్థత్యాగ మొనర్చెనని ఆబాలగోపాలము చెప్పుకొందురు,

గీ. పదిపదారేండ్లచిన్నది, చనువుకొన్న
దనుపమశుభాంగి, లోకపుంజనులకొఱకు
భర్తననివీను సన్యసింపంగ నంచు
నిన్ను వేనోళ్ల సందఱుఁ జెప్పుకొనరె ?

లోకులు తరింపుఁడో, నా కర్ధాంగివౌటచే నాపుణ్యమంతయు నీది.

వి— నాథా ! నాకేమియు తోఁచదు. నన్ను రక్షింపుఁడు. నన్నుద్ధరింపుఁడు. నాయందనుగ్రహము నిలుపుఁడు.

మ. నలపుల్ మొల్కల నెత్తుటేమొదలు, మీపై వాంఛలన్నిల్పి ; మి
మ్ముల నాకున్ జతకూర్పుమంచు, నిరతంబుఁ వీటికిఁ వచ్చు పూ
జ్యులకుఁ బూజలొనర్చి నందులకు నెల్లో ; పూర్వపుణ్యంబునఁ
గలిగెన్ మీపరిచర్య ; యింత కింకులన్ వాకుత్తె పాణేశ్వరా ?

మ, ధనధాన్యంబులు లేకపోయినను, విద్యాభావిభాగోదయం
బును, భక్తిప్రతిపాదకత్వము, ధనమ్ముల్ వోలెభావించి, మీ
కనయంబుఁ సుఖసేనసేయుటకునై యర్పించె మాతండ్రి ; మీ
రును గైకొంటిరి ; న్యాయమే? యింకుల వాకున్వగి పాణేశ్వరా!

సీ. మునుపుగంగాతీరమున సాధ్వి మీతల్లి
కేనొనర్చిన సేవ కిది ఫలంబె ?
మిము గ్రహింపకమున్న మిముగాంచుమాతృ మో
హించిప్రేమించుట కిది ఫలంబె ?
రాత్రింబవల్లు మీరాక, చంద్రోదయం
బెట్లుగ్ల తలచుట కిది ఫలంబె ?
విష్ణుప్రియకుగల్గె వెలలేని, రతనమం
చెంచి, యెల్లరనుట కిది ఫలంబె ?

గీ. కులమునుద్ధరించుట కొక్కకొడుకె యైన
నాథ ! నాగర్భవాసమ్మునఁ జనించి

యింత పేరుప్రతిష్ఠ గడించునంచు
నెంచియున్నందు కీనాటి కిది ఫలంబె?

(చూచి) హా! ఏమిది? మీయందు, సూర్యచంద్రులు, భూమ్యాకాశంబులు కాన్పించుచున్నవి. దేవతలు, ఋషులు, బ్రహ్మ, విష్ణు, రుద్రులు, మీరే అఖిలము. నామాయనశించినది. నాజన్మ ధన్యమైనది పోయెను. లోకముద్ధరించుటకు పోయెను. సంతోషముగా మీకనుజ్ఞ నిచ్చుచున్నాను. నాథా! ఏమేమో అంటిని పిచ్చిదానివలె.

గౌ—ప్రియా! ఇదంతయు జగన్నాటకముగదా! నీవేమియు నధైర్య పడవలదు. నీవే నేను, నేనే నీవు, మనమెచ్చట నున్నను అద్వైతసుఖమే అనుభవింతము. ఏదీ ఒకముద్దు?

వి—ఎప్పుడును మీకు ముద్దులే! మిమ్ములలంకరించనా?

గౌ—ప్రియా! నాగవాసి పేదల కేలా మందారలకు? పుష్పకోమ లులగు పువ్వుబోండ్లకివ్వి ధారణార్హంబులగుగాక. తగినభంగి నీక లంకారమొనరించెదగాక! ఈపుష్పమాలచే స్వయముగా నన్న లంకరింపనిమ్ము. మనలో మనకు భేదమేలేదు. (అలంకరించి ముద్దుబెట్టుకొనుచు)

వి—నాథా! నిద్రవచ్చుచున్నది.

గౌ—నావక్షస్థలముపై శిరస్సిడి హాయిగా నిద్రింపుము, ప్రియా!

వి—(అట్లేనిద్రించును.)

గౌ—ఇది కదా సమయము! ఇదికదా! యదను, శృంగారసముద్రమున నుద్భవిల్లిన చంద్రబింబమో యనునట్లు నాప్రియురాలు ముద్దుమొగము, నావక్షస్థలంబుపైవ్రాల్చి, యొట్లు స్మృతిలేక పడియున్నది? ఈమెవలెనే యీలోకము కృష్ణభగవానుని మఱచి విషయవాంఛలలో మునిగియున్నది. నాహృదయమో రాగహీనమై లోకము నుద్ధరింపుమనుచున్నది. ప్రియురాలి

నెడబాయుదునా? ప్రియజనని నెడబాయుదునా? సహా సన ద్వీప పట్టణవాసులగు భక్తుల విడనాడదునా? దేశదేశము లనుండి ననుచూచుటకు వచ్చిన తీర్థయాత్రికుల విడనాడుదు నా? ఆ! త్యాగముచేసియే తీరవలయును. త్యాగములేనినా డు నావాక్యము లెవ్వరును విశ్వసింపరు. (శిరస్సువెల్లగ ప్రక్కకుతొలగించి) భార్యావ్యామోహమును, స్థలాభిమాన మును, ఇంద్రియలోలుండనై నేనిక్కడ నుండుటకన్న, విరాగి నై, దేశదేశమ్ముల సంచారమొనర్చి, కృష్ణనామామృతమును పంచిపెట్టి, ప్రజలవ్యామోహమును మాన్పుట మంచిదికా దా? సన్న్యాసులు యువకులే సిద్ధులకు బూనుకొనరేని, మఱె వ్వారి[illegible]ములకు గడంగువారు? పడుచుపెండ్లామును విడుచుట, ముదుసలియు, ప్రేమాస్పదయునగు తల్లినివిడుచుట, శరీరసౌ ఖ్యములనువిడుచుట, విడిచి తిరిగి తద్వాంఛలను మనస్సునం దు చేరనీకుండుట, ఇవి నాకు సాధ్యములా? ఆ! సాధ్యములు కాకేమి? గోపాలకృష్ణుండు నాయండనుండ నాకు సాధ్యము కానిదున్నదే? (వెలగలవస్త్రములు తీసివేసి, కావిగుడ్డలు చేత బట్టుకొని) ఆలస్యముచేసినచో ప్రియ నిద్రనుండి మేల్కొను నేమో? ఈగుడ్డలనిప్పుడే చుట్టుకొనియెదను. దివ్యానార్పి ఆశ్రమస్వీకారమునకై కేశవభారతిస్వామివారి నాశ్రయించె దను. వారు పూర్వ మొకప్పుడు నాకు చెప్పియేయున్నారు. భారమంతయు గోపాలకృష్ణునిదే?

సీ. కామాంధకారంబు కనులఁగప్పుటచేత
కనులార నిన్నుఁ గన్గొనగరాదు
విషయవాంఛలకు, నువ్విళ్ళూరుచుంటచే
విందుగా నీకథల్ వినగరాదు

ఆలుబిడ్డలసేవ కలవాటుపడుటచే
నీసేవచేయఁ గాంక్షింపబోరు
దేహాభిమానంబు తీవరించుటచేత
నినుబూజసేయగా నేర్వబోరు

గీ. ఇట్టివారికి నీభక్తి నెట్లొ, గరప
ఇహసుఖంబులు త్యజియించి యేగుచుంటి,
వయసుచెల్లిన తల్లిని, వయసునగల
భార్య నెట్లు బ్రోచెదవో? గోపాలకృష్ణ.

(నిష్క్రమించును.)

వి—(నిద్రనుండిలేచి) ఏడీ! నాప్రాణనాథుఁడేడీ? ఎటుఁవోయెనో? నాథా! నాథా! అర్థరాత్రి ప్రణయములా? జీవితేశ్వరుఁడు పలుకఁడేమి? ఏమున్నది? ఏమున్నది? పోయినది. పోయినది. నాపెన్నిధిపోయినది. ఈయంధకారమేమి? (దివ్వె వెలిగించి) ఎంతమోసమైనది? నీవక్షస్థలంబున సుఖంబుగ నిద్రించుటే నా కపరాధమయ్యెనా? అదిగో తలుపులు తెరువబడియున్నవి. ఇంకేమనుకొనిన నేమిప్రయోజనము. నాకొంప నేనే తీసుకొంటిని. ఆ తేనెతేటలు, ఆవలపులు, ఆసొలపులు, ఆసొగసులు, ఆలాలనములు, అన్నియు నిందులకేనా? నాజీవితమున కంధకారమే గతి యనునట్లు ఈప్రదేశమంతయు నంధకారములోముంచి పోయితివా? (విడువబడిన వలువలుగాంచి) ఈ వస్త్రములే బరువయ్యెనా? ఈ అలంకారములే వికారములాయెనా? నాయిడుఫలాహారములు భారమైనవా? నీఅర్ధాంగినే! నీధర్మపత్నినే! అనురాగవతినే! నీవేలోకమని నమ్మియున్నదాననే, అట్టి నన్నువరి కప్పగించిపోయితివి? అత్తా! అత్తా!

(శచీదేవి నిద్రమేల్కొనివచ్చి) ఎందులకే, అర్ధరాత్రిలేపెదవు. కుఱ్ఱవాడు సుఖముగా నున్నాడుకదా!

వి—మీకుమారుడెక్కడ? సుఖమెక్కడ? మనసర్వస్వము పోయినది.

శ—హా కుమారా! చెప్పినంతయు చేసితివిరా? (స్మృతితప్పిపడిపోవును.)

వి—నాపెన్నిధానమే! నారత్నమే! నాసంతోషమే! నాజీవమే! అయ్యో! ఎంతదౌర్భాగ్యురాలను. హానాథా! నాజీవితాలవాలమా! నాప్రేమైకనిధానమా! (స్మృతితప్పిపడిపోవును.)

(తెరపడును.)

రంగము—14.

గంగకావలితీరము, కాత్వాపురి, కేశవభారతిస్వామికుటీరము.

[స్వామి జపముచేసుకొనుచు కూర్చుండును.]

గౌరాంగుడు—[ప్రవేశించి.]

గీ. ఘోరసంసారవార్ధి మగ్నుండనయ్య!
పాపపంకంబులోపలఁ బడితినయ్య!
బాధలవిముక్తిచేసి కాపాడరయ్య!
ఈవు పూజ్యుండవని ఆశ్రయించితయ్య!

(సాష్టాంగనమస్కారము చేయును.)

కే—నాయనా! నీవెవ్వరవు? నీచారిత్రమేమి?

గౌ—ఋషిచంద్రమా! నన్ను మీరెఱుంగరా? పేరు నిమి. తొల్లి మీరు నవద్వీపమునందు నన్నుగాంచి నా కాశ్రమమిప్పించెద నని చెప్పియుండలేదా? అందువలన నేను తమ పాదపద్మముల నాశ్రయింపవచ్చినాడను.

కే—ఔను. నాయనా! నీవు గౌరాంగుడవా? అప్పుడు చెప్పినమాట వాస్తవమే. కాని, నీకింద్రియనిగ్రహము ఘటకష్టము. సన్యాసి చేయుదోషము స్వల్పమైనను క్షమించబడదు. కావున నేబదేండ్లైనను రానిమ్ము. అంతవఱకు తొందరపడకుము.

గౌ—మహాత్మా! నే నేమనఁగలను? తమరు పెద్దలు, నేను బాలుడను.

గీ. మృత్యుదేవత సన్నబడేండ్లవఱకు
జేరరాకుండునటు లాస జేసెదేని
ఇపుడె, మరలి, యింటికిబోదు; నింక మిమ్ము
నిట్టిగోడనలకొఱకుఁ బ్రార్థింపనయ్య!

ఆయుర్దాయ మట్లుంచుడు. వయస్సునకు సన్యాసమునకు సంబాధ మేమున్నది? వృద్ధుడే కామాంధుడైయుండకూడదా? యౌవనవంతుడే ఇంద్రియనిగ్రహత్వమును బ్రకాశింపకూడదా?

కే—(స్వ) ఈమార్గమున నితని మెప్పించుట కష్టము. [ఆలోచించి] నాయనా సన్యాసికాబోవువాఁడు, తల్లి అజ్ఞయును భార్య సమాధానమును బడసి రావలయునుసుమా!

గౌ—వారి అనుజ్ఞపొందియే వచ్చితిని.

కే—నే నీమాటనమ్మను. వారు నీ కనుజ్ఞనిచ్చియుండరు. నీకు సన్యాసమిచ్చిన సమాచారము వారెఱింగినంతనే "నన్ను నాబిడ్డ నెడబాపె, బుద్ధిచెప్పి వెనుకకు మరల్పకూడదా? ఎంతదుర్మార్గుడ"ని నీతల్లియు, "నన్ను నాభర్త నెడబాపె, క్రూరాత్ముడ"ని నీభార్యయు గోలుగోలుమనియేడ్చి, ఆదుఃఖబాష్పములనుండి శాపాగ్నికురియించి, నన్ను గాల్చివేయుదురు. ఉత్తమస్త్రీల ముందఱ, నీతాపసియెంత? నీజపమెంత? నీకు సన్యాసమీయజాలను. ఇంటికిపోయి హాయిగా కృష్ణనామామృతమును గ్రోలుచు చిరంజీవివై వర్ధిల్లుము. పొమ్ము.

గా—ఆహాహా! కృష్ణా! యనునామ మెన్నాళ్ళకు చెవినిబడినది.
ఏమి చల్లదనము, ఏమిసుఖము, ఏమిహాయి (భారతినిజూచి)
కృష్ణా! మామనోహరకా!! కృష్ణా! సత్యభామాధవా! కృష్ణా!
భక్తచింతామణీ! కృష్ణా! ముక్తికాంతామణీ! కృష్ణా! జగద్వ
ల్లభా! కృష్ణా! జగన్మోహనా! ఎన్నిసారులు నిన్నుతలచినను
తృప్తిమేకలుగదేమి? నీసౌందర్యము, నీవిలాసము, నీఅవతా
రము, అప్రతిమానము, దురూహ్యము. ఐనను నాచేతిలో
చిక్కితివి. నానోటిలోపడితివి. నాతలవాకిటబాధింపబడితివి,
నన్నావహించితివి. నేనే నీవు, నీవే నేను, మనకు భేదమే లేదు
సుమా! (స్మృతితప్పిపడును.)

కే—ఆహా! ఇట్టి మహానుభావునికి నేనా సన్న్యాసమిప్పించువాడను.
(ఉపచారములచే సేదతీయును.)

గా—కృష్ణా! కృష్ణా! అదిగో! గోపికలు శృంగారించుకొని నీవెను
వెంటనేవచ్చుచున్నారు. ఆహా! ఎంతిఆనందముగా వెడలుచు
న్నారు. కృష్ణా! వారేమిచేసినను నీవూరకొనెద వేల?

సురట—ఆదితాళము.

ప—శృంగారించుకొని వెడలిరి, శ్రీకృష్ణునితోను,
అ—అంగరంగవైభోగముతో, గో
పాంగనామణులెంతో సొగసుగ—శృం.
చ—నవ్వుచు కులుకుచు నొకతె, కొప్పున
పువ్వులు ముడుచుచు నొకతె
1. దువ్వుచుకురులను నొకతె, కృష్ణుని
రవ్వజేయుచునొకతె వేడ్కగ—శృం.
2. మగడువీడనుచునొకతె, రవిక
బిగువున జేర్చుచు నొకతె

తగును తనకనుచు నొకతె, పాద
యుగముల నొత్తుచు నొకతె వేడ్క—గ—శృం.

3 సొక్కుచు సోలుచు నొకతె, కృష్ణుని
గ్రక్కున ముద్దిడునొకతె
పక్కకురమ్మనుచు నొకతె, మనుపుల
నక్కరనొసగుచు నొకతె వేడ్క—గ—శృం.

4 పరిమళములందుచు నొకతె, శ్రీ
హరిహరియనుచు నొకతె,
యురమున జేర్చుచు నొకతె, పయ్యెద
జరిపి వేడుకొనుచు నొకతె, వేడ్క—గ—శృం.

5 సారసాక్షయనుచు నొకతె, కను
సైగనుబిలుచుచు నొకతె,
రారాయనుచు నొకతె,
త్యాగరాజసఖుడనునొకతె, వేడ్క—గ—శృం.

ఇదిగో-ఆగుడాగుము- నేను గోపికనై వచ్చుచున్నాను- కృష్ణా! పోవు
చుంటివా? ఆగవా కృష్ణా! (మరల స్మృతి పీడితుడును.)

కే—(లేవదీసి) గౌరా! పిచ్చిపట్టినదా యేమి? నే నెవడను?

గౌ—(చూచి)

గీ. నన్ను బృందావనమ్మునకు గాలువెట్ట
నిమ్ము; పున్నెమ్ము నిదె కట్టుకొమ్ము; నాకు
నాచతుర్థాశ్రమమ్మిమ్ము; నన్ను నుద్ధ
రింపుము; భవదవాగ్ని భరింపజాల!

కే—నాయనా! నీయట్టివానికి సన్యాసమేల? నీయట్టివా డేఆశ్రమ
మునం దున్నను నొకటే, నీవే నన్నుద్ధరింపవలసినవాడవు. ఈ

జన్మమునకు నాకు నీస్థితిరాదు- నన్ను చిన్నబుచ్చక యింటికి పొమ్ము నాయనా !

గా—అట్లైన నే తిరిగిపోవలసినదేనా ? మీయనుగ్రహము నాపై ప్రసరింపదా ? మీవాగ్దానము నిలుపుకొనరా ?—పోవలసిన దేనా ? (విచారమగు దృష్టితో వెనుకకు వెనుకకు పోవును.)

కే—ఆహా ! ఏమాచూపులు !

గీ. కన్ను లరమోడ్చి, దుఃఖపుంగణములొలుక
కొలకుల, మొగమ్మువంచి, సద్గుణగణాఢ్యు
డవె; సెలవుపుచ్చుకొనక, దానరుగువిధము,
చురుకుచూపయి, నన్గాల్చుచున్న దేమొ?

పిలిచి ఆశ్రమం బిచ్చెదను. (ప్ర) తండ్రి! గారంగా ! రా! రా! పోవలదు-నీ కాశ్రమం బిచ్చెదను—మంగలీ ! రమ్ము—

గా—(మరలివచ్చి) ధన్యుడను- ధన్యుడను- ఆగోపాలకృష్ణమూర్తియే మిమ్ముల నిట్లు ప్రేరేపించియుండును.

[మంగలి ప్రవేశించును.]

కే—మంగలీ నీపేరేమి?

మం—అరిదాసంటారండి నన్ను.

గా—ఆపితకులాగ్రణీ ! హరిదాసుడవా?—నేనును హరిదాసుడను కాబోవుచున్నాను—స్వాములవారి ఆజ్ఞయైనది. నా కేశభార మును తొలగింపుము- నేను బృందావనములో సంసారభార ము దింపి, అచటనుండి మరలవచ్చినపుడు నీకు కృష్ణనామా మృతమును పంచియిచ్చెదను.

మం— ఆహా ! మేఘంలో మెరుపు. సముద్రంలో రత్నం. చీక ట్లో వెల్గు- కేశబంధంలో ముఖమండలం—ఓహో ! ఈతల

కష్టంకూడా చూశ్కేదండి—బాబూ మీపాదాలట్టుకోవాలంటే-
అట్టుకుంటాను- మిమ్మల్ని మోయమంటే మోస్తాను—ఆపని
మాత్రం జేయలేనండి—నాక త్తర్దదాలంటే తలమీద- నా
చేతులోంచికిపోతాయ్- అప్పుడు రక్తం పిస్తుంది- నావల్లమా
త్రం కాదండీబాబూ-

గౌ—హరిదాసూ—ఏదీ ? నాముగమువంక కన్నులుమూయక
చూడుము. నాదీనస్థితి, తిలకింపుము. నావిన్నప మాలింపు
ము—నీపాదంబులు పట్టుకొని ప్రార్థించెదను.

మం—హా—బాబా ! మీరు గొప్పోరు- అంతమాటనకండీ- అలా
గేచేస్తా- (కత్తితో తలస్పృశించినవెంటనే కత్తిజారి క్రింద
పడును.)

ఆ ! అ ! మీరెవోరు ? ఓరుమీరు ! గౌరాంగయ్యోరు ? కాదండీ-
కాదండీ ! అదిగో నెమిలిపించం- అదిగో చక్రం- అదిగో
పిల్లంగోరు- అదిగో పీతాంబరం- కృష్ణమూర్తివిబాబోనీవు-
కృష్ణమూర్తి- రక్షించాలిబాబో- రక్షించాలి. (అని పాద
ములపై బడును.)

గౌ—హరిదాసూ ! ఏమిది- పిచ్చిపట్టినదా- ఆచిందులేమి- నీవు
చేయవలసిన పనియేమి ?

మం—(చూచి) ఆవస్తు వేదీ ? నేను చూచినవస్తువేదీ—పిచ్చే
నండిబాబూ ! మతోయింది- క్షమించండి బాబూ-

కే—ఓయీ ! హరిదాసూ ! గంగాతీరమున, క్షురకర్మగావింపుము.
నాయనా- గౌరాంగా- క్షురకర్మానంతరమున గంగలో స్నా
నమొనర్చి కాషాయాంబరములు ధరించి నాదగ్గరకు రమ్ము.

(హరిదాసు, గౌరాంగుడు, నిష్క్రమింతురు.)

కే—ఆహా! ఈమహానుభావుని స్పృశించిన ప్రతివానికి కృష్ణభక్తి కలుగుచున్నదే! ఇట్టి పురుషుని నే నిదివఱ కెన్నడును వినియుండలేదు. కనియుండలేదు. అదిగాక, ఇతడు కృష్ణభక్తుడో- కృష్ణుడో- ఏమాత్రమును బోధపడకున్నది.

మ. ఒకటన్ భక్తునిఁబోలె ధ్యానమొనరించున్ “కృష్ణ! కృష్ణా!” యటం
నొకటన్ దీనునియట్లు వాఁరిబిబ్రతిమాలున్ “రక్ష! మాం రక్ష” యం
చొకటన్ కృష్ణునిచూపు నెమ్మొగమునందున్; కృష్ణ భక్తుండొ?
యీ, వికచాంభోజదళాక్షు, డార్తిహరుఁడా గోపాలభూపాలుఁడో?

[కాషాయాంబరధారియై గౌరాంగుఁడు ప్రవేశించును.]

కే—నాయనా! ఇదిగో దండము- కమండలము- పుచ్చుకొనుము. (యిచ్చును)

గౌ—మహాప్రసాదము. నేనిఁక బృందావనంబున కరుగవచ్చునా?

కే—పై వేషముమాత్రమే మారినది. పరమపవిత్రమును- భవలతాలవిత్రమును, నగుమంత్రరాజ ముపదేశించెదను. (చెవిలో శ్రీకృష్ణమంత్ర ముపదేశించును.)

గౌ—(భక్తిపరవశుఁడై) కోరుకొనిన పదార్థము దొరికినది.

గీ. మంత్రములలోన నుత్తమ మంత్రమేది?
నామములలోన నుత్తమనామమేది?
అట్టి శ్రీకృష్ణమంత్ర నామాక్షరములు
దొరకినవి- నాతసంబయ్యె- గురువరేణ్య!

అయ్యా! ఇఁక బృందావనంబున కరుగుదునా?

కే—ఒక్కటి మిగిలినది- నీపేరు మార్చవలయును.

గీ. అన్న! నిమియంచు, గౌరాంగుడంచు నిన్ను
పిలచిరిందాక లోకు, లీమీఁద నిన్ను

వారు "శ్రీకృష్ణచైతన్యస్వామి" యంచు
పిలిచెదరుగాక - భక్తి వర్థిలగదన్న !

నాయనా ! పోవుదవుగాని ఒక్కసారి ఆలింగనసుఖ మీయవా నిన్నుచూచిన నట్టికోరిక పుట్టుచున్నది.

చై—మహాత్మా-ఇదిగో గురుదక్షిణ గైకొనుడు.

గీ. ఏనెవండనో? సందియమేల? రండు
కౌగిలింగొండు- మీ రెఱుంగంగనగును
బాలుడనొ ? బాలగోపాలబాలకుడనో ?
ఇదిగో, గురుదక్షిణను, గ్రహింపుడయ్య !!

(కౌగిలించుకొనును.)

కే—కృష్ణా ! కృష్ణా ! (యనుచు స్మృతితప్పి పడిపోవును.)

తెరపడును.

రంగము—15.

యమునానదీతీరము—బృందావనము.

[చైతన్యస్వామి ప్రవేశించును.]

చై—బృందావనమా ! ధన్యాత్మురాలవు. మాగోపాలకృష్ణుడు నీతరులతాగుల్మాదులకు దర్శనస్పర్శనభాగ్య మిచ్చుటచేతనే నీ వెంతయు పూజ్యురాలవు. నీవైనను, ననుగూర్చి, ఆసామికి చెప్పరాదా ? హా కృష్ణా ! నిన్నింకెప్పుడు చూతు నయ్యా ! నాపరితాపము నీవెఱుంగవటయ్యా !

సీ. నీపాదకమలంబు నెమ్మినమ్మితిగాని
అన్యులపాదంబు లాశ్రయింప.
తావకరూపసౌందర్యంబు స్తుతియించి
తిన్‌గాని వేఱు, నుతింపలేదు.

నీవాగమృతధారకై వేచియుంటినే
గాని, మహాలోకపల్కుఁ గాంక్ష జేయ
నిరుఁగౌఁగిటను జేర్ప, నే, గోరుదునుగాని
అర్థాంగికౌఁగిలినైనఁగోర

గీ. తిరిగి తిరిగి నీకాలుకు గాసిల్లి పట్టి
విసిగి నేసాగితిని, కనుపింపవేమి ?
కరుణకలుగదె యింతిచ్చు గానిపైన
పుంఢుమార్గంబు జూపవా ? మోహనాంగ !

(ముందు పరికింపించి) ఈ రేవులో నెవ్వఁడో చాకలి బట్ట లుదుకుచున్నాఁడు- వీనిని కృష్ణభక్తుని గావించెదనుగాక—

చై—(సమీపించి) ఓయీ ! చాకలీ ! ఒక్కసారి కృష్ణా యనుము.

చా—(స్వ) ఓహో ! బిచ్చపోఁడు- నాస పాడన్ లో యిండికోభాగమా ! (ప్ర) పోవయ్యా ! నాదగ్గిరేం లేదు.

చై—నాయనా! నాకేమియు నీయక్కఱలేదు. నేను ముష్టికై రాలేదు. హరినామామృతమును పంచిబెట్టుటకై వచ్చితిని. ఒక్కసారి కృష్ణాయనుము.

చా—నే పేదోణ్ణండిబాబూ ! మీవల్లె ఉంటే నాకు గడవదండీబాబూ ! ఈలోపల ఒకగుడ్డుతుక్కుంటూనాండి- ఓగుడ్డుతుక్కుంటే ఓటిణాడబ్బులొస్తాయండి - ఆటిణాడబ్బుల్తో, పెళ్లాం, బిడ్డలు, సుట్టాలు- పక్కాలు—

చై—(నవ్వుచు)

గీ. ఇంతియేకద నీభయ మింత యేల ?
చేలముక్కంతసేపు నాచేతికిమ్ము
పనానుష్టను నీపనిఁ, బూనినీవు
కృష్ణనామమ్ము భజియింపు మింతిలోన.

చా—దానికేంగానండీ, ఏమి, ఈయక్కర లేదుగదా !

చై—ఏమియు నీయనక్కఅలేదు. ముమ్మాటికిని నిజము (బట్టతాను లాగుకొని యుమకుచుండును.)

చా—నే నేమనాలో చెప్పాడి.

చై—కృష్ణా ! యనుము.

చా—కృష్ణా—

చై—మరలననుము. మరలననుము. కృష్ణా, యనుము.

చా—కృష్ణా—కృష్ణా—కృష్ణా—(యనుచు నృత్యముచేయుచుండును)

చై—ఏమి వీని అదృష్టము. జగన్నాథదేవాలయమున, మహాఅద్వైత శిఖామణి యనుపేరుగాంచిన వాసుదేవ సార్వభౌమ పండితుని చేతను, కాశీనగరములో ప్రకాశానంద సరస్వతిచేతను, వేద శాస్త్రాదులలో జయించి, వేదము భక్తిపరమని అర్థముజెప్పి శాంకరభాష్యమునకు భక్త్యర్థమునే చెప్పి, ఎప్పటికోగాని 'కృష్ణా' యనిపించలేకపోయితినే—ఎంతో వాగ్విజృంభణమైన వెన్కనోగాని వారొప్పుకొని "కృష్ణా'యనరైరే! వారు చిందులు దొక్కుసరికి మహాప్రళయమైనదే! వీడిట్టే కృష్ణనామామృతమును గ్రోలుచున్నాడే. ఇందులకే కాబోలును చదువుకున్నవాని కన్న చాకలి మేలందురు.

[చాకలి భార్య ప్రవేశించును]

చా—భా—ఈచిందులేమిటి? ఈసన్నాసోడు ఏదో మందెట్టాడు.

చై—నే నేమిమందుపెట్టలేదమ్మా! అమృతముపోసితిని.

చా—భా—ఏదో పోశావు-(భర్తను ఆపబోయి తానును 'కృష్ణా' యనుచు చిందులు దొక్కుచుపోవును)

చై—పుణ్యదంపతులు-పుణ్యదంపతులు.

గీ. 'కృష్ణ'యంచొకసారి వచించినంత
పాప సంబంధములు పటాపంచలగును
కృష్ణ! కృష్ణా! యటంచు మీరెడము లేక
పలుకుచుంటిరి- పుణ్యదంపతులు మీరు!

గీ. యజ్ఞయాగాదులఁ జేయునట్టివారు
కర్మఫలములకై తిరుగాడువారు
చొరఁగరానట్టి రాజ్యంబు జొచ్చినారు
పుట్టినందుకు మీజన్మములు ఫలించె!

చై—నాయనా! అగుడాగుడు- మీరిట్లే ప్రతిదినము నొకసారైనను మీగ్రామములో భజనచేయుచుండుడు- పాపములు నశించిపోవును.

వా—నాకిల్లు అక్కర్లేదండీ- ఆకలె లేదండీ. మీవెంట వచ్చేస్తానండీ-

చై—అట్లుగాదు. నీపనులు నీవు చేయుచు భక్తి చేయుచుండుము. నేను పోవలసియున్నది నాయనా.

వా—దండాలు బాబో! మాకిలా ఓరు బోధ చేయలేదండీ-

చై—(నిష్క్రమించును.) (వాకిలి చైతన్యునిచూచుచు చిందులుద్రొక్కుచు పాడుచుండును.)

తెరపడును.

చోరనంది అరణ్యప్రాంతము.

[ఒకవైపున నిత్యానందుడు ప్రవేశించును]

ని—అయ్యో! మాశచీదేవికి, విష్ణుప్రియాదేవికి, ఊరట కల్గించుటసాధ్యముగాకున్నదే! నాటిమాటలకై నామహానుభావుని కొఱకై దేశదేశములు దిరిగితినే- ఎక్కడచూచిన నాయననామము చెప్పుకొనువారేకదా- ఆయనదర్శనమునకై వేచియున్నవారేకదా! జగన్నాథమున వాసుదేవసార్వభౌమునికి కృష్ణభక్తి నుపదేశించి పోవుచు, మరలదర్శనమిచ్చెదనని చెప్పెనట- ఆమహానుభావుడు మాటదప్పువాడుకాడే-! అయినను ఆయన కన్పడువఱకు నేనుమాత్రము వెదకుటమానరాదు.

(నిష్క్రమించును.)

[విష్ణుప్రియ పురుషవేషముతో ప్రవేశించి]

ఆహా! లోకమున తగిన సత్ప్రవర్తనము కలిగి బోధించువారు లేకపోవుటచేగదా, లోకము మాయామయమైయున్నది. సహజకోమలులగు స్త్రీలుగదా, సాంప్రదాయములు నిలుపబెట్టవలసినవారు. అట్టిస్త్రీలకు స్త్రీలె బోధగావించవలయును- నన్నుబోలు ఒక్కసామాన్యవనితయే దక్షిణదేశమున నెంతో పని చేయగలిగినపుడింకను విదుషీమణులెంత లెంత కార్యములు సేయగలరో? కాని నాభర్తను చూచుటకీపయే, సన్నిధికమై బాధించుచున్నది. దినమొక్క యుగమువలెనున్నది. ఎంతకష్టపడినను, ఆయనయునికి చెప్పువారు మాత్రము కాన్పించుటలేదు. ఎచ్చట బయల్పడిపోదునో యని పురుషవేషముదాల్చివచ్చినందులకు బాగుగనేయున్నది. కాని ఈఅరణ్యమధ్యమున దారిచూపువారే లేరుగదా! హా! ప్రాణప్రియా! గౌరాంగా!

తపసు చేయుచున్నను, దృష్టిమాత్రము నీపైకి మాత్రమే ఆకర్షిం
చుకొనుచుంటివి-

చ. చనుచున్నన్ దినములున్; నెయ్యపుతల సంచారంబు గావించినన్
వనటం బొందుచునున్న; గ్రంథములలోనన్ దృష్టి పోనిచ్చినన్
వనితాపంబులఁ జేర్చువారలకు జ్ఞానంబింత బోధించినన్
మన ప్రేమాభవదీయస్వప్నమె నాశల్ చేయునో వల్లభా !

నీప్రియంబగు వాక్యములు; నీప్రియంబగుచూపులు, నీప్రియతమం
బగు హృదయము- అనుభవించు యోగ్యత నాకు లేకపోయి
నదిగదా! ఇంకెవ్వరి నిమిత్తమై, ఈజీవయాత్ర సాగించుకొందు
ను. ఈశరీరము ధరించి యుందును. మీఅమ్మగారి నిమిత్తమై
నను గృహమునందుండనైతినే! అహా! దాహమగుచున్నది.
కాని ఈ అరణ్యమున నీరిచ్చువారెవరు? ఆకలికన్నంబెట్టువా
రెవరు? నాప్రియుని దర్శనమైనచో ఈబాధలన్నిటికి లెక్క సేయ
నుగదా! దాహము- దాహము- (అనిపడియుండును)

[దొంగలనాయకుడు నారోజీ ప్రవేశించును.]

నారోజీ—ఓయయ్యా! మీరు ?

వి—నేనొక బ్రాహ్మణబాలుడను. దాహమగుచున్నది- మీరెవ్వరు? మీవృత్తి యేమి?

నారోజీ—(పోయి నీరుతెచ్చియిచ్చి) నేనా దొంగలనాయకుణ్ణి!

వి—అట్లనా? (నీరుత్రాగి) నాదగ్గర నేమియు లేదే! పాపము- నేను నిన్ను అసంతృప్తిపాలు చేసితినిగదా-

నారోజీ—పోనిలెండి- నాయింట్లో ఉండండి. అరణ్యానికి పట్టాభిషేకం చేస్తా- మీవంటిమొగం మావాళ్లల్లో లేనేలేదు.

వి—అట్లవచ్చెదనుగాని- నన్ను త్వరలో పంపించవలెను. ఇందులకు నిక్కమేనా?

నారోజీ—ఆ! మాదగ్గర అబద్ధం లేదండీ. గుడ్డగుడుసూ మీకన్నీ యిచ్చి
మరీ పంపుతాం. కాని కళ్లకు గంతలుగట్టి దిగబెట్టిస్తాం.

వి—సరే! నీయుపకారము మరువజాలను- పద- (స్వ) దొంగలలో
నెట్టి చక్కని కట్టుబాట్లున్నవి. (నిష్క్రమింతురు.)

[నిత్యానందుడు ప్రవేశించును.]

ని—ఆహా! ఈఅరణ్యమెంతదుర్గమమైయున్నది. ఇంతశ్రీకరమయ్యును, వానప్రస్థులకెంతయు నానందదాయకంబయి యుండుననుటలో సందేహము లేదు. అరణ్యములు మునీశ్వరులపాలి కామధేనువులు కదా- భిషగ్వరులపాలిటి కమృతనిధానములుగదా.

సీ. సారతరంబైన సంసారదావాగ్ని
జల్లారు నిటనిముసంబునున్న
ఈప్రకృతి విచిత్ర వీక్షింప మాహాత్మ్య
మైన నాహ్లాదమ్ము గలుగకున్నె
ఫలవృక్ష సముదాయములు నేత్రపర్వంబు
సేయవే లోదృష్టి చేయనున్న
జలజల ప్రవహించు సెలయేళ్లచప్పుళ్లు
కరగింపవే? యెట్టి కఠినుడున్న

గీ॥ పరమయోగీంద్రులకు సౌఖ్యకరములైన
చోరవారింబునకుగూడ సుందరములు
ఎవనికానందమునుగూర్ప దీఅరణ్య
మతడు కష్టుండు; దౌర్భాగ్యుడవనిలోన!

మా గౌరాంగు డిచ్చటనైనను పటకుటీరము నిర్మించుకొని యుండె
నేమో! వెదకెదను.

(నిష్క్రమించును.)

[మరియొకప్రక్క— చైతన్యస్వామి ప్రవేశించును.]

చై—మా గోపాల కృష్ణుని బాల్యచేష్టలెన్నిమారులు తలంచుకొని
నను తృప్తియే కలుగదుకదా ?

శ్లో. మాతః, కిం, యదునాథ ? దేహి చషకం, కింతేన ?
పాతుంపయః, తన్నాస్త్యద్య, కదాస్తివా ? నిశి,
నిశాకావా ? అంధకారోదయః, ఆమీల్యాక్షియుగం,
నిశాప్యుపగతా, దేహీతిమాతుర్ముహుః, వక్షోజాంశుక
కర్షణోద్యతకరః కృష్ణస్స పుష్ణాతునః.

ఉ. అమ్మ, యిదేమిరా? యదుకులాగ్రణీ? గిన్నెయొసంగు, మేల? పా
లిమ్మగఁ ద్రావ, లేవిపు డదెప్పుడు ? రే, అదియెట్టిది? అంధకా
రమ్మగు నన్నుఁ గన్మొగిచి, రాత్రివచ్చెను వేగ పాలుతే
తెమ్మని, తల్లిపైటవడిదీయుముకుందుని విస్మరింతునే ?

[దొంగలు ప్రవేశింతురు.)

1 దొంగ—ఒరేరేవ్ బోడ్డోసురా ? పీడితో మనకేం లాభంలేదురా?

2 దొంగ—బోడిగాని గీడిగాని పట్టుకు పోవలసిందేరా ? మనవారి
ఆస లేదటర్రా? ఎవడుకనబడ్డానరే తెమ్మని ?

3 దొంగ—సరే పట్టుకుందాం పదండ్రి ?

4 దొంగ—అందరం ఎందుకురా? మీరిద్దరు పట్టుకోండిరా ?

(సన్యాసి సమీపమునకు చేరుదురు.)

చై—అయ్యా ! మీరెవ్వరు? కృష్ణభక్తులవలె కాన్పించుచున్నారు ?

1 దొంగ—ఇదేంట్రా! మనం బక్తులంట.

2 దొంగ—అరే! బక్తులు మనలాగే ఉంటారు కాబోసు.

3 దొంగ—ఆ! ఆళ్లదేశంలో అలాగే?

4 దొంగ—ఇదంతా దొంగయేసంరా ! పట్టుకోండి?

(దొంగలనాయకుడు- నాగోజీ వచ్చును.)

చై—అయ్యా! నీవెవ్వడవు? కృష్ణ భక్తునివలెనున్నావవు.? ఇదిగో నానమస్కారము గైకొనుము. (చేసి) ఒక్కసారి కృష్ణాయనుము. నాకెంతో ఆనందము కలుగును.

నా—మీరు సన్యాసోత్తంగారా? మాదొంగలున్నచోటికి రాదగ కొచ్చారు.

చై—ఏమి? నీవుదొంగవా?

గీ. దొంగలకు దొంగ, దొరలకు దొరయెవడో
యోగులకు యోగియెవ్వడా యుత్తమోత్తి
ముండు గోపాలకృష్ణుండు మోహనాంగు
డతడుగో; నీహృదయమునందు, నడుగో! అడుగో!

గీ. స్ఫూర్తిచేతను దొంగవై వెలసితేమి?
నీదు హృదయాబ్జ పీఠిపై నీరజాక్షు
డార్తజనరక్షణైక, కళాకరుండు.
నృత్యమొనరించుచున్నాడు నేనుగాంతు!

నా—వాస్తవం అండి? నాగుండెల్లో కుట్టుడున్నాడా! ఎన్నోపాపాలు చేసానే? ఎన్నోగొంతికలు నులిమేశానే? నాలో కుష్టుడున్నాడా? ఎగతాళి చేస్తున్నారా?

చై—ఉన్నాడు, నేను స్పష్టముగా చూచుచున్నాను. ఒక్కసారి కృష్ణాయనుము? నీయందాయనకెంతో ప్రీతి. ఎంతో వాత్సల్యము.

1 దొంగ—ఇదేంగారి యిహరీతం? (కమండలము తీసి నీరు క్రింద పోయును.)

2 దొంగ—నాగుండెలు కొట్టుకుంటున్నాయిరా (దండముతీసుకొనును.)

3 దొంగ—నాకు యికారం పుడుతోందోశే.

4 దొంగ—యిదేంగోరి? మనదొర ఈబోడోడి ముందు పిరికోడై పోయాడు.

నా—కృష్ణా !

చై—ఇంకను బిగ్గరగా అనుము.

నా—(బిగ్గరగా) కృష్ణా! (అని చిందులు త్రొక్కును.)

(దొంగలు వాని సాహపోయి 'కృష్ణా' యని చిందులు త్రొక్కుదురు)

చై—ఏమి వీరిఅదృష్టము. చావుపుట్టుకలు నశింపజేయు నామమును గ్రహించిరి.

నా—ఇసాంటోయి ఆడిరు, నేనింకా మీదొంగనికాను. ఉడబ్బేమి నాకక్కర్లేదు. కృష్ణా ! కృష్ణా ! ఏమిసుఖం! ఏమిసుఖం! మీరు పంచుకోండి. కొంత దానధర్మాలు చెయ్యండి. కాదు కాదు. ఏరివోరికిచ్చెయ్యండి. నేను బాబుగారెంటపడి కృష్ణా, యంటూపోతాను.

దొంగలు—మాకుమాత్రం ఎందుకు? మేము నీయెంటే వస్తాము.

చై—రండు, భక్తులారా! రండు- కృష్ణుని కీర్తింపుడు. అతడే మనల నుద్ధరించు మోక్షసామ్రాజ్య లక్ష్మీకళత్రుండు.

దొంగలు—(భజనచేయుచుందురు.)

చై—నే నింక పోవుదునా? నారోజీ!

నా—బాబూ! మమ్మల్నొదిలేసి యెల్తారా.

చై—నాయనలారా! ఒక్కమాటవినుండు. మీయజమాని చెప్పినట్లుగా ఎవరిసొమ్ములు వారికి మిగిలిన వానినిచ్చి, వారిదగ్గర క్షమార్పణ కోరి, తరువాత నావెంట రండు.

దొంగలు—(భయముతో నొకరిమొగమొకరు చూచుకొందురు.)

1 దొంగ—మమ్మల్ని ఖయిదులో యేస్తారుబాబూ.

2 దొంగ—మమ్మల్ని కొరతవేస్తారు తండ్రీ.

3 దొంగ—మమ్మల్ని బతకనియ్యరు బాబో!

4 దొంగ—అదిమాత్రం మాచేతకాదండోయి.

నా—అయ్యగారు చెప్పినట్లు చేస్తారా? లేదా?

చై—మీకేమియు భయమువలదు. నాగోజీ! నీవు వెంటనుండి కృష్ణభజన చేసుకొనుచుండోయి, ఎవరివి వారికప్పించుము. వారే మియు బాధింపరు. చైతన్యుని స్నేహితులమనిచెప్పుడు. మిమ్ము గౌరవింతురు. ప్రేమింతురు. మీతోకలసి భజనచేయుదురు. భయములేదు పొండు.

దొంగలు—చిత్తంబాబూ (నిష్క్రమింతురు.)

నా—బాబూ! మాదగ్గర బేపనోళ్ల పిల్లోడొకడున్నాడండోయ్ వాడంప గాదండీ. మీరయినా తీసుకుపొండి. అక్కడతో నాచిక్కులన్నీ వదిలిపోతాయి.

చై—ఏదీ! తీసుకొని రమ్ము, చూచెదను.

నా—(నిష్క్రమించును.)

(నిత్యానందుడు ప్రవేశించి—చూచి)

ని—గీ. తీరెను పథశ్రమము; కడతేరె, కష్ట
వితతి; సమకూరె ధైర్యంబు; పిన్నవాడు
దొరకె; చిన్నారిపొన్నారి; దొరలభించె;
మానిధానంబు జిక్కె నామాటదక్కె!

(సమీపమునకు చేరి) హాతండ్రీ! ఎన్నాళ్లకు నిన్ను చూచితిని. (కౌగిలించుకొనును) కన్నులు కాయలుకాచినట్లున్నవి కదా లోకమునిమిత్తమై ఎట్టికష్టములు బడుచుంటివి. మహానుభావా!

చై—నిత్యానందా! నిన్నువదలి వచ్చినందులకు క్షమించుము. ఈశరీరదానమునకు కారణభూతురాలగు శచీదేవి సుఖముగానున్నదా? నీరాక నవద్వీప పట్టణమునుండియేనా?

వి—
ము. తలపఁగాశాని దుర్గంతదుర్వ్యథల, మాతాభార్యలచ్చోట చిం
తిలుచున్నారలు దిక్కులేక, సఖు లార్తిగ్రుంగుచున్నారు ; భ
క్తులు "గౌరాంగ"యటంచు నెంతయునుగగ్గోలొందుచుండెన్, కృపా
జలధీ ! యేటికి వారిపైనను, దయాసారంబు వర్షింపవో !

విష్ణుప్రియమ్మగారునిన్నొక్కసారి చూచుటకై పరితపించుచున్నారు. ఆమె తమనిమిత్తమై, జగన్నాథమున వేచియున్నారు. విష్ణుప్రియాంగనయు కాషాయవస్త్రధారిణియై, దేశదేశంబుల సంచారంబొనర్చుచు, స్త్రీలకు పతిభక్తి బోధింపుచున్నదట.

చై—నిత్యానందా ! నిన్నుచూచిన నవద్వీపవాసుల చూచినట్లేయున్నది. బాల్యమునుండియు నానిమిత్తమె నన్నో పాట్లుపడుచుంటివిగదా ! ఆనాడు మాధవునిచే తగిలిన గాయపుమచ్చయే కద యిది (అని చేగగిసికొనును)

[నాగోజీ బ్రాహ్మణబాలకుని తీసికొని వచ్చును—బాలుడు గౌరాంగునిచూచి గౌరాంగుడు నిత్యానందునిచూచి, నిత్యానందుడు బాలునిచూచి విస్మయపడుదురు.]

నా—బాబా! ఈరేనండి-సెలవు. నే నెల్తానండి (నిష్క్రమించును.)

విష్ణుప్రియ—హా! గౌరాంగా! హా! ప్రాణప్రియా! (పాదములనాలింగనము చేసికొనును) నీ ఆకారమెంతలో మారిపోయినది. ఆహా ! ఏమాకారమిది !

సీ. నీలంపుటుంగరాల్ నీముంగురుల్ గాంచు
ధన్యతంగాంచలేదా ? మహాత్మ !
తిరుమణి శ్రీమూర్ధ్నిగీథితుల్ గలముఖ
పద్మమా, యిట్లయ్యె ప్రాణనాథ !

బంగారు వల్వలకుఁ గాంతి జేకూర్చు
కాయమా, యిది, యింతకాలదక్కె!
మా సతీసుకుమారు మూరుని గేరెడు
సౌందర్యరాశి ! యీచందమైతివి;
గీ. అకట ! యిల్లొసఁగటంచు నే, నరసియున్న
మూఁడుమేల్కొనియుండు ; నేమందునిప్పుడు
సర్వసౌభాగ్యములు నీటఁ జారిపోయె
మిమ్ముధ్యానించు టొక్కటే మిగిలె నాథ!
ఎన్నాళ్ళకు మీదర్శనము లభించినది !
శచీ—(మెల్లగా తొలఁగించి)నా సమిత్తమున నొక రిద్వురకు భరింపరాని
బాధలే కలిగినవి. నిత్యానందా? ఒక్కఁడవ నందనను సంతృప్తి
పరుపఁగలనా ?
ని—హా! విష్ణుప్రియా దేవీ!
సీ. ఆత్మనాథుని బాసి, అత్తగారినిఁ బాసి
ఏపట్టెలందు చరించితమ్మ!
ప్రాణనాథునిదర్శ నాభిలాషను, శరీ
రాన, ప్రాణములెల్ల పూనితమ్మ!
సహజకోమలరూప సరళత్వమునుమాని,
పురుషరూపము నేలపూనితమ్మ!
ఘోరకాననమున, గుమ్మరి గుమ్మరి,
కడకు దొంగలపాల బడతివమ్మ!
గీ. తానకీసపతివ్రతాత్వమ్ముమహిమ
దొంగలును ప్రాణదాతలై తోడు పడిరె?
మగలనినుచూచు భాగ్యమ్ము మాకుగలిగె?
అత్తగారిని వీక్షింతు వమ్మ! రమ్మ!

భి—నిత్యానందా! ఇప్పుడు మూలత్తగా రెందున్నారు?
ని—జగన్నాథమున నున్నారమ్మా! మిమ్ము జూచుటకై పరితపించు
చున్నారు.
చై—నిత్యానందా! పోవుదము పద. అమ్మగారిని చూడవలయునని
చిత్తము తహతహలాడుచున్నది. కృష్ణా! నీలీలలు తెలిసికొన
శక్యముగాదుగదా!

మ. భవదీయాజ్ఞలవశాళిఁ దాల్చుచు, భవద్భక్తాళి దర్శించుచున్
భవదంఘ్రిద్వయిఁ బూజసేయుచు, భవన్నామంబు చింతింపుచున్
భవదారాధన చేయుకంటెకలదే? భాగ్యమ్ములోకమ్మునన్
భవసత్యద్భుతలీల లెవ్వరెరుగున్ బ్రహ్మణ్య చూడామణీ!
(నిష్క్రమింతురు.)

రంగము—17.

జగన్నాథము, దేవాలయము.

[శచీదేవి, విష్ణుప్రియ, వాసుదేవసార్వభౌమయతీంద్రుడు, ప్రతాపరు
ద్రరస్వామి, నిత్యానందుడు, భక్తులు, నిల్వబడియుందురు.]

[చైతన్యస్వామి ప్రవేశించి] ఓజగన్నాథదేవ!

గీ. ధరణి, పుట్టజేసితి, పరస్పరవిరోధ
వస్తువుల, నందు సూత్రంబు, భాతినుంటి
వంటవెద్దానికిని, మాయయనగ, దీని
గాధ తెలియుటెకా! జగన్నాథదేవ!

గీ. మనుజదేహంబుదాల్చి న, మానుషంబు
లం బొనర్తువు; నీదురూపంబు, మెరుపు

భంగి చూపింతు, గాంచి యుప్పొంగిపోదు
మోదదయానిధీ! శ్రీజగన్నాథదేవ!

(సాష్టాంగనమస్కారముచేయ, అందరు చేయుదురు.)

వి—(శచీదేవికి నమస్కారము చేయును.)

చై—(శచీదేవికి సాష్టాంగనమస్కారముచేసి) అమ్మా! ఆనాడు నీవు సన్యసించుట కనుజ్ఞనిచ్చుటచేతనే దేశసేవచేయగలిగితిని. నా దిగ్విజయమాలకించి ఆనందింపుము. నీదగ్గర సెలవుగైకొని ఆశ్రమస్వీకార మొనరించి, బృందావనంబును జేరి, యమునాతోయములందు స్నానమాడి, గోపాలకృష్ణునిదర్శించి, కృష్ణనామామృతమును దెచ్చి, దక్షిణదేశమంతయు జాతిమతవివక్షత లేక పంచిపెట్టితిని. జాఫరాబాదు, సోమనాథము, కన్యాకుమారి, అంతయు సంచారము చేసితిని. ఇదుగో, చూచితివా, వాసుదేవసార్వభౌములు, వీరితో శాస్త్రవాదమొనర్చి, కృష్ణభక్తులుగా చేసితిని. వీరు ప్రకాశానందయతీంద్రులు, కాశీపట్టణము. వీరును అట్టి భక్తిరసమాస్వాదింప గలిగిరి. వీరు భక్తులగుటచే, ఈప్రాంతమున వీరిశిష్యకోటి సమస్తమును, కృష్ణనామామృతమును గ్రోలుచున్నారు. నేను చేయవలసిన పనులు తీరినవి. ఇప్పుడు నీయిష్టము, నీ వేఆశ్రమమున నుండుమన్నను ఉందును, నీ ఆజ్ఞ—

శ—నాయనా! నీదేశసేవ కొనియాడదగినదే? ఇప్పుడు నిన్ను గృహస్థాశ్రమస్వీకారముచేయుమనునంత మూర్ఖురాలనా? ఈజగన్నాథమునందే యుండుము. ఇది మాకు సమీపము. అప్పుడప్పుడు వచ్చి నీదర్శనముచేసికొనగలము.

చై—అమ్మా! అట్లేగాని, ఈబాలకుడెవ్వడో చూచితివా?

శ—(చూచి) నాయనా! గుర్తింపజాలకున్నాడరా! ఎవ్వరో నీవంటి సన్యాసియే.

ని—అమ్మా! ధన్యురాలగు మావిష్ణుప్రియాదేవి! మాముద్దుకోడలు.

శ—(చూచి) ఆలాగా! ఆచిహ్నములన్నియున్నవి. (కౌగిలించుకొని) మాతల్లీ! కన్నులబడితివా? కుమారుని కన్నను, నిన్నుమిక్కిలి నా కన్నులగాంచి యుండలేదు. "మీయింటినీయూర పతిభక్తిసమాజము స్థాపించిరనియు "ఈయూర, మహిళామండలి స్థాపించినదనియు, ఈయూర బాలికాపాఠశాల' స్థాపించినదనియు" నచ్చుచుపోవుచుండువారు వేనోళ్ళ చెప్పుకొనుచుండగా విని ఆనందించుచున్నానుగాని, నేటికి మరల నిన్ను కన్నులార గాంచు భాగ్యము కలిగినది. కాని, (కన్నులనీరు నొచ్చుకొని) నీ గర్భమున నొక్క శిశువును చూడనోచనైతినిగదా?— ఈ వేస ముందులకు నచ్చినదమ్మా!

ని—తల్లీ! అరణ్యములో నెవ్వరును గుర్తింపకుండుటకై ఉన్నారిచ్చు, శీలము కాపాడుకొన్నది.

చై—విష్ణుప్రియాదేవి! నాకు నీవిప్పుడు మాతృసమానమగుటచే వందనీయురాలవు. ఇవిగో వందనములు (నమస్కరించును.) నిస్స్వార్థత్యాగముచేతనే ప్రజలు భక్తులై సంతసిల్లుచుండిరి. నీవేదైనను కోరుకొనుము.

వి—(సాష్టాంగదండముచేసి) మహాత్మా! నేనేమికోరుకొందును. పరమపవిత్రంబులగు మీపాదుకల నొసేనకురాలు కోరుచున్నది. నిత్యమును పూజించుకొందును.

చై—అట్లే గ్రహింపుము. (ఇచ్చును.) ఈఅవతారమున నాకేప్రేమామృతమును స్వేచ్ఛగా జల్లుటకు వీలులేకపోయినది. మరల సోనాముఖియందవతరించి, 'హరనాథ్' అను నామమున,

వ్యవహరింపబడి, గృహస్థాశ్రమమునందే యుండి, కృష్ణ...
మందరిచే దార్శించెదను. అప్పుడు నీకధికానందము చేకూర
గలదు.

ని—(పాదుకలకు నమస్కరించి, శిరస్సుపై బెట్టుకొని) జన్మము ధన్య
మైనది, నాకక నేకోరికలును లేవు,

గీ. సార, పరమ పతివ్రతాచారధీర
లేమహాపదార్థము గోరినిచ్చగంతు
రదిలభించెను, నాయ శిరోగిమల రె;
చల్లనడియెను, హృదయంబు చల్లవడియె!

చై—నిత్యానందా! నీకేమి కావలయును?

ని—మహానుభావా! విగ్రహారాధనమును గూర్చి భక్తులలో కొంద
లు సందేహపడుచున్నారు.

చై—నేనాసందేహనివృత్తిచేసెదను. భక్తులారా! వినుండు. చదువున
కక్షరంబులెట్లు మార్గముచూపునో, దేశములు తెలిసికొనుటకు
పటములెట్లు తోడ్పడునో, అట్లేవిగ్రహారాధన, ముక్తికి
సాధనము. విగ్రహముల గొల్చువారలగాంచి నవ్వరాదు;
హాస్యముచేయరాదు; మహానుభావుడగు, రామకృష్ణ పరమ
హంసయే తొలుత విగ్రహారాధకుడయ్యె. అదిగాక, మహా
రాజువిగ్రహమూరేగించి ఆనందింతుమా? లేదా? అట్లే
భగవంతుని ప్రతిమ నూరేగించి, ఆనందింపవచ్చును. విగ్రి
హమునకాధారమగు మహారాజుండునని యెట్లు నమ్ముదుమో
ప్రతిమకాధారమగు శక్తిగలదని నమ్మకముండవలయు. ఇందు
సందేహమేమియు వలదు.

ని—అయ్యా! ఎట్టివాడు సమస్తకర్మలను పరిత్యజింపవచ్చును?

భక్తగౌరాంగ్.

భక్తవత్సలుని దివ్యప్రభావంబు, వే
నోళ్ళపొగడుటే మనోహరంబు!

గీ॥ అతనినామాక్షరములె? దివ్యామృతంపు
గుళిక, లతని సేవనము యోగులకుగూడ
జీవనము, పండితవరేణ్యా! చెప్పనేల?
అతడు సూత్రమ్ము కాడె? జీవాళికెల్ల!

మీకందఱకదియే నాకడపటి అభివాదనము;-కృష్ణసేవ, కృష్ణధ్యాన
ము- మరువకుడు-

సీ॥ సంసారవిహ్వలో సమయగా రక్షించు
నందనందను సాటి యెందు లేడు!
శాశ్వతానందంబు సౌఖ్యంబు నొసగూర్చు
నందనందనుసాటి యెందు లేడు!
కష్టసంచయములన్ గడపిఁ జేర్చిబోషించు
నందనందను సాటియెందు లేడు!
ఈషణత్రియ వార్ధినీకంగఁ గాపాడు
నందనందనుసాటి యెందు లేడు!

గీ॥ భక్తి, సేవింపు మతని, క్షమాత్మకుణమ్మ,
ప్రేమ, భజియింపు మతని రాత్రింబవళ్లు,
సందియంబులఁ గాలంబు జరుపనేల?
నందనందను సాటి యింకెందు లేదు!!!

చైతన్యుడు నిత్యానందునివంక చూచుచు నిష్క్రమించును. నిత్యా
నందుడు చైతన్యుని చూచుచు, "ఎవరని నిర్ణయించెదరా"
అనిపాడుచుండును.

(తెరపడును)

సంపూర్ణము.



చై—భక్తులారా! కర్మలను వదలువాడు లోకంబునందే లేడు. కావు
న నే కర్మఫలముల నీశ్వరార్పణమని పెద్దలు వదలిపెట్టుదురు.

మంజరి.

వేయిమాట లికేల ? వినుడయ్య! మీరు,
విగ్రహంబులబూజ వెలయఁజేసినను,
చిత్రంబులోపల చింతించుకొన్న,
సవ్యభక్తి పఠించు పెలియు కట్లున్న,
ఇంటనుత్సవమున్న మృత్యువేయున్న,
యెచ్చోట నెప్పుడు నేభంగినున్న,
భగవంతునామంబు పఠనెప్డు చెప్పుల,
అత్యంత మచ్చోట నాతక్షణంబ
బాష్పధారలు గారవలయుఁ గన్నులను,
పుల్కరింపుల దేహ ముప్పొంగవలయు,
చిరునవ్వు మొగమునఁ జెలువారవలయు
నిర్జీవప్రతిమనా నిల్చితానుండు
తనలోన నానంద తత్పరుండగును,
సర్వకర్మ లతండు జారంగవిడుచు.

వా—ముక్తిసాధన మెఱింగింపరా ?

చై—కృష్ణభక్తికన్న వేరు సాధనమేమున్నది ?

సీ॥ గోపాల కృష్ణుని కోమలపాదార
విందస్మరణమె- నివృత్తిపథము !
నందనందనుని "కృష్ణా" యంచు భక్తితో
పిలిచినఁ జాలు; జన్మలు హుళక్క!
రాధికాధిపుని, రా! రా! మోహనాంగా! య
టంచు నమ్మనుటయే, యమృత పదము!

పెద్దాపురము ముట్టడి

కాకినాడ నాట్యమిత్రమండలివారిచే కాకినాడ, పెద్దాపురము,
రాజమహేంద్రవరము మొదలగుచోట్ల జయప్రదముగా
ప్రదర్శింపఁబడిన చారిత్రాత్మక నాటకరాజము.

డెమ్మీసైజు
130 పుటలు

వెల రు 1.

గ్లేజు కాగితములు
మూడు హాఫ్‌టోన్ పటములు

కర్త:—బుద్ధవరపు పట్టాభిరామయ్య.

రుస్తుంఖాను ఘోరకృత్యములు—నూరుద్దీను ప్రభుభక్తి—రాజన్నసాహసము—సోమయాజి ప్రతిభ—సోమిదమ్మ విశ్వాసము-వత్సవాయ సోదరుల విక్రమము—రాఘునమ్మదేవి నైతికౌన్నత్యము-రామయ్యమ్మదేవి క్షాత్రము— విజయరామరాజు వీరధర్మము—నైజామ్-ఉల్-ముల్క్ ధర్మవర్తనము మొదలగునవి యిందు సముచితముగ, రసవత్తరముగ, చిత్రింపఁబడినవి.

ఇది నవ్యగాంభీర్యదృఢకల్పనా సమన్వితమై, వీరరసప్రపూరితమై హృదయోద్రేకభావభరితమై, మొదటినుండి తుదవఱకొకేరీతిని చదువరుల హృదయముల నాకర్షించి భాబ్బలిని మఱపింపజేయగల యుత్తమనాటకము, చెన్నపట్టణము ప్రెసిడెన్సీ కాలేజీపండితులగు బ్రహ్మశ్రీ విస్సా అప్పారావుపంతులు **M.A., L.T.,** గారి యమూల్యోపోద్ఘాతముతో విరాజిల్లుచున్నది.

చిఱునామా :—

బుద్ధవరపు పట్టాభిరామయ్య,
గాంధీనగరము, **కాకినాడ.**

14646